/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
మంగళవారం
29-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 235
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

శ్రావణ మాసం, మంగళవారం, తిథి : త్రయోదశి మ.02.48 వరకు, నక్షత్రం: శ్రవణ, తె:02.43 వరకు, వర్జ్యం: ఉ.03.19-04.43 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.34-09.23 వరకు, రాహుకాలం: మ.03.23-04.56 వరకు

## అభివృద్ధి పథంలో ఆర్థిక వ్యవస్థ



అన్ని రంగాలు అభివృద్ధి చెందాలి

దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిపే రోజు దగ్గర్లోనే ఉంది

ప్రధాని మోదీ

5

# భవిష్యత్తుకు బాటలు

ప్రతి పేద కుటుంబం నిన్నటి కంటే నేడు.. నేటి కంటే రేపు.. రేపటి కంటే భవిష్యత్తు బాగుండాలనే సంకల్పంతో...

- ఆ రెండింటినీ మార్చే శక్తి చదువుకు మాత్రమే ఉంది
- దాన్ని మనస్ఫూర్తిగా నమ్మి పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నాం
- ప్రతి పిల్లాడిని, పాపను చెయ్యి పట్టుకొని పెద్ద చదువులు చదివిస్తున్నాం
- తద్వారా ఆ కుటుంబాలు పేదరికం నుంచి బయటకు రావాలని అడుగులు
- జగనన్న విద్యాదీవెన పిల్లల భవిష్యత్ మార్చబోయే పథకం
- గత పాలనకు, మీ బిడ్డ పాలనకు మధ్య తేడా గమనించండి
- చంద్రబాబు రాజకీయం చరిత్ర మొత్తం వెన్నుపోట్లు, మోసం, అబద్ధాలే
- గొడవలు సృష్టించి శవరాజకీయాలు చేసేందుకు కుట్ర చేస్తున్నారు
- నగరి బహిరంగ సభలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి




**చిత్తూరు, ఆగస్టు 28 (మనం న్యూస్):**

నేటి తరం మరో 80 ఏళ్ల పాటు ఆత్మవిశ్వాసంతో ప్రపంచంతో పోటీపడాలంటే వారి ప్రయాణాన్ని, వారి జీవిత ప్రమాణాన్ని ఈ రెండింటినీ మార్చే శక్తి ఒక్క చదువుకు మాత్రమే ఉందని మనస్ఫూర్తిగా నమ్మి పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బాటలు వేస్తున్నాం. ప్రతి పేద కుటుంబం నిన్నటి కంటే నేడు.. నేటి కంటే రేపు.. రేపటి కంటే భవిష్యత్తు బాగుండాలనే సంకల్పంతో నాలుగేళ్ల పాలనలో అనేక కార్యక్రమాలు చేపట్టాం. ప్రతి పిల్లాడిని చెయ్యి పట్టుకొని పెద్ద చదువులు చదివించి.. తద్వారా ఆ కుటుంబాలు పేదరికం నుంచి బయటకు రావాలని అడుగులు వేస్తున్నాం అని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. జగనన్న విద్యా దీవెనతో వందశాతం ఫీజురీయింబర్స్మెంట్ అందిస్తూ అక్షరాల 9,32,235 మంది పిల్లలకు మంచి చేస్తూ నేరుగా బటన్ నొక్కి 8,44,336 మంది పిల్లల తల్లుల ఖాతాల్లోకి అక్షరాల రూ.680 కోట్లను నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి జమ చేస్తున్నామని చెప్పారు. నగరిలో అమలు చేస్తున్న ఈ కార్యక్రమంతో విద్యా దీవెన పథకం ద్వారానే అక్షరాల 26, 98,728 మంది పిల్లలకు మంచి జరిగిస్తూ 24,53,389 మంది పిల్లల తల్లుల ఖాతాల్లోకి కేవలం ఈ ఒక్క పథకం ద్వారానే అక్షరాల 11,317 కోట్ల రూపాయలు జమ చేశామని చెప్పారు. చిత్తూరు జిల్లా నగరిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మాట్లాడారు. నగరిలో జరుగుతున్న కార్యక్రమం రేపు మన పిల్లల భవిష్యత్తును మార్చబోయే కార్యక్రమం. తల్లిదండ్రుల పేదరికం పిల్లల పెద్ద చదువులకు, వారి భవిష్యత్తుకు అడ్డు రాకూడదనే మంచి మనసుతో పెద్ద చదువులకు అయ్యే పూర్తి ఫీజుల మొత్తాన్ని మనందరి ప్రభుత్వం భరించే ఈ కార్యక్రమమే జగనన్న విద్యా దీవెన అని చెప్పడానికి

..మిగతా 2లో




# అన్నగారికి వందనం

ఎన్టీఆర్ స్మారక నాణెం విడుదల

సినీ, రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ ఎంతో ప్రత్యేకం: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

ఎన్టీఆర్ రూ.100 నాణెం విడుదల చేసిన రాష్ట్రపతి

హాజరైన ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు

ఇది ఎన్టీఆర్‌కు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నా

మహిళలకు ఆస్తిలో హక్కు ఉండాలని ఎన్టీఆర్ చెప్పారు

ఎన్టీఆర్ ఒక తరం హీరో కాదు, అన్ని తరాలకు ఆదర్శ హీరో : పురందేశ్వరి

విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారకరామారావుకి జాతీయ గుర్తింపు దక్కింది స్వర్గీయ నందమూరి తారక రామారావు శత జయంతి.. తెలుగు సినిమా ద్వారా దేశ సంస్కృతిని చాటి చెప్పారు. రామాయణ, మహాభారతాలకు ఆయన నటనతో జీవం పోశారు. రాముడు, కృష్ణుడి చరిత్రని అందరికీ చాటి చెప్పారు. ఆయననే రాముడు అనుకునే స్థాయిలో నటించారు. ఎన్‌టీఆర్ కేవలం కొంత మందికే హీరో కాదని, తరతరాలకు హీరో.. శతజయంతి సందర్భంగా అన్నగారికి వందనం.

వివరాలు.. 5లో



## రోవర్ ముందు భారీ గొయ్యి..

### రూట్ మార్చిన ఇస్రో

చంద్రుడిపై భారీ బిలం గుర్తింపు

ఇస్రో సూచనలతో మార్గాన్ని మార్చుకున్న రోవర్

మరిన్ని ఫోటోలను విడుదల చేసిన ఇస్రో

5

సూర్యుడిపై పరిశోధనలు..

ఆదిత్యుడిపై అధ్యయానికి ఇస్రో సిద్ధం

'ఆదిత్య ఎల్-1'కు ముహూర్తం ఖరారు!

సెప్టెంబర్ 2న ఆదిత్యుడిపై అధ్యయన యాత్ర

# పాఠశాలల్లో సెల్‌ఫోన్ల నిషేధం

బోధనలో ఆటంకం కలగకుండా చర్యలు

విద్యార్థులు, ఉపాధ్యాయులకు నిబంధనలు వర్తింపు

తరగతి గదుల్లోకి వెళ్లే ముందు టీచర్లు తమ ఫోన్లను పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి అప్పగించాలని విద్యాశాఖ సూచించింది

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

విద్యాశాఖ కార్యదర్శి కీలక ఆదేశాలు





**అమరావతి, ఆగస్టు 28 (మనం న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో మొబైల్ ఫోన్ల వాడకంపై ప్రభుత్వం నిషేధం విధించింది. విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సోమవారం సాయంత్రం పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్ ఉత్తర్వులు విడుదల చేశారు. బోధన సమయంలో ఎటువంటి ఆటంకం రాకుండా, ఉపాధ్యాయులతోపాటు విద్యార్థులు పూర్తి ఏకాగ్రత పాఠ్యాంశాల మీదనే ఉంచాలన్న ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు విద్యాశాఖ స్పష్టం చేసింది. ఈ ఉత్తర్వుల్లో అధికారులు పలు నిబంధనలు పెట్టారు. పాఠశాలలకు విద్యార్థులు మొబైల్ ఫోన్లు తేవడంపై పూర్తి నిషేధం విధించడం జరిగింది. అంతేకాదు.. టీచర్లు కూడా తరగతి గదుల్లోకి మొబైల్ ఫోన్లు తీసుకురావడంపైనా నిషేధం విద్యాశాఖ విధించింది. తరగతి గదుల్లోకి వెళ్లే ముందు టీచర్లు తమ ఫోన్లను పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి అప్పగించాలని విద్యాశాఖ సూచించింది. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పాఠశాల విద్యాశాఖ హెచ్చరించింది. అయితే.. మధ్యాహ్నం భోజన విరామ సమయంలో, ఇతర విరామ సమయాల్లో మొబైల్ వినియోగించవచ్చని విద్యాశాఖ తెలిపింది. తిరిగి హెడ్‌మాస్టర్‌కు అప్పగించి.. పాఠశాల సమయం ముగిసిన తర్వాత తీసుకోవాలని విద్యాశాఖ సూచించింది. యునెస్కో విడుదల చేసిన గ్లోబల్ ఎడ్యుకేషన్ మానిటరింగ్ రిపోర్ట్ ఆధారంగా.. పాఠశాల విద్యా శాఖ ఈ చర్యలు

..మిగతా 2లో

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు



ఇన్ని అక్రమాలు దేశంలో ఎక్కడా లేవు

ఏపీలో ఎప్పుడూ లేని వింత సమస్య వచ్చింది

రాష్ట్రంలో ఓట్ల అక్రమాలపై సీఈసీకి ఫిర్యాదు

టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగిస్తున్నారు

ఉరవకొండ లాంటి ఘటనలు అన్నిచోట్లా జరుగుతున్నాయి

టీడీపీ అధినేత చంద్రబాబు

**న్యూఢిల్లీ, ఆగస్టు 28, (మనం న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో ఓట్ల అక్రమాలపై కేంద్ర ఎన్నికల సంఘానికి టీడీపీ అధినేత చంద్రబాబు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఢిల్లీ వెళ్లిన ఆయన సీఈసీతో దాదాపు గంటపాటు సమావేశమయ్యారు. ప్రధానంగా టీడీపీ సహా ఇతర ప్రతిపక్ష పార్టీల సానుభూతిపరుల ఓట్లను అడ్డగోలుగా, నిబంధన లకు విరుద్ధంగా తొలగించిన ఉదంతాలను ఎన్నికల సంఘానికి వివరించారు. అనంతరం మీడియాతో చంద్రబాబు మాట్లాడారు. రాష్ట్రంలో ఎప్పుడూ లేని వింత సమస్య వచ్చింది. ఒక పార్టీ ఓట్లు తొలగించాలనే ఆలోచన గతంలో ఎవరికీ

..మిగతా 2లో

## డిసెంబర్‌లోనే లోక్‌సభ ఎన్నికలు



పాలక బిజెపి అడుగులు వేస్తోందన్న మమతా బెనర్జీ

వివరాలు.. 2లో

### మంచిమాట

లోకంలో అన్నిటికన్నా సులువైన పని నమ్మకాన్ని కోల్పోవడం
అన్నిటికన్నా కష్టమైన పని నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి
అన్నిటికన్నా కఠినమైన పని నమ్మకాన్ని కాపాడుకోవడం

శుభోదయం

# ఈసారి కూడా మాదే విజయం



కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాం..

ఢిల్లీకి చేరిన ఏపి దొంగ ఓట్ల వ్యవహారం

పరస్పరం ఇసి ముందు టిడిపి, వైసిపిల ఫిర్యాదు

నిష్పక్షపాతంగా విచారణ జరపాలని చంద్రబాబు డిమాండ్

దొంగ ఓట్లకు చంద్రబాబే ఆద్యుడు : విజయసాయిరెడ్డి

వివరాలు.. 2లో



## లిక్కర్ స్కాం కేసులో కొత్త ట్విస్ట్..

లంచం తీసుకున్న ఈడీ ఆఫీసర్

మద్యం కేసులో కీలక అధికారులపై సీబీఐ కేసులు

నేరపూరిత కుట్రకు పాల్పడ్డారన్న ఆరోపణలతో కేసు నమోదు

2

# 597 పోస్టుల భర్తీకి సర్కార్ గ్రీన్ సిగ్నల్

ఏపీపీఎస్సీ గ్రూప్- 1, గ్రూప్ -2 పోస్టుల భర్తీకి అనుమతి




**అమరావతి, ఆగస్టు 28 (మనం న్యూస్):** నిరుద్యోగులకు శుభవార్త చెప్పింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. రాష్ట్రంలో గ్రూప్-1, గ్రూప్-2 పోస్టుల భర్తీకి సిద్ధమైంది.. దీనికి సంబంధించిన ఉత్తర్వులు ఈ రోజు జారీ చేశారు.. ఏపీపీఎస్సీ ద్వారా 597 పోస్టుల భర్తీకి అనుమతి లభించింది.. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు జీఏడీ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి.. గ్రూప్-1లో 89 పోస్టు భర్తీ చేయనుండగా.. గ్రూప్-2 ద్వారా 508 పోస్టులు భర్తీ చేయబోతున్నారు..

గ్రూప్-1లో భర్తీ చేయనున్న పోస్టుల విషయానికి వస్తే.. డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ కో-ఆపరేటివ్ సొసైటీస్ పోస్టులు-05 , బీసీ వెల్ఫేర్లో- 01, డైరెక్టర్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్-04, డైరెక్టర్ ఆఫ్ స్టేట్

..మిగతా 2లో

## లిక్కర్ స్కాం కేసులో కొత్త ట్విస్ట్..

న్యూఢిల్లీ, ఆగస్టు 28 : ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన విషయం తెలిసిందే. ఇటు తెలంగాణ రాజకీయాల్లోనూ లిక్కర్ స్కాం కేసు ప్రకంపనలు సృష్టించింది. అయితే, ఈ కేసులో తాజాగా కొత్త కోణం బయటకు వచ్చింది. లిక్కర్ కేసు దర్యాప్తులో అధికారులు లంచం తీసుకున్నట్లు ఆరోపణలు బయటకు వచ్చాయి. వివరాల ప్రకారం.. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో మరో ట్విస్ట్ బయటకు వచ్చింది. కేసు దర్యాప్తులో అధికారులు లంచం తీసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలో ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్ పవన్ ఖత్రీపై సీబీఐ కేసు నమోదు చేసింది. ఖత్రీతో పాటుగా అప్పర్ డివిజన్ క్లర్క్ నితేష్ కోహర్, క్లారిడ్జెస్ హోటల్స్ సీఈవో విక్రమాదిత్య, ఎయిర్ ఇండియా ఉద్యోగి దీపక్ సాంగ్వాన్, అమన్దీప్ సింగ్ ధాల్, బీరేందర్ పాల్ సింగ్, ప్రవీణ్ కుమార్ వాట్స్‌పైకూడా సీబీఐ కేసు ఫైల్ చేసింది. అయితే, సదరు అధికారి లంచం తీసుకున్నట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. రూ.5కోట్లు తీసుకున్నట్లు ఆరోపణలున్నాయి.

## డిసెంబర్‌లోనే లోక్‌సభ ఎన్నికలు

- పాలక బిజెపి అడుగులు వేస్తోందన్న మమతా బెనర్జీ

కోల్‌కతా, ఆగస్టు 28 : ఈ ఏడాది డిసెంబర్‌లోనే లోక్‌సభ ఎన్నికలు నిర్వహించేందుకు పాలక బీజేపీ పావులు కదుపుతున్నదని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారం కోసం కాషాయ పార్టీ అన్ని హెలికాప్టర్లను బుక్ చేసిందని చెప్పారు. మమతా బెనర్జీ సోమవారం టీఎంసీ యువజన విభాగం చేపట్టిన ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ మూడోసారి అధికార పగ్గాలు చేపడితే దేశం నిరంకుశ పాలనలోకి నెట్టబడుతుందని దీదీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఏడాది డిసెంబర్‌లోనే సార్వత్రిక ఎన్నికలకు వెళ్లేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని, ఇతర పార్టీలకు అవకాశం లేకుండా ఎన్నికల ప్రచారం కోసం దేశవ్యాప్తంగా హెలికాప్టర్లను ఆ పార్టీ బుక్ చేసిందని దీదీ పేర్కొన్నారు. ఇప్పటికే మతాల మధ్య చిచ్చు రేపిన బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే దేశాన్ని అది విద్వేష జాతిగా మార్చేస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బెంగాల్‌లో మూడు దశాబ్దాల సీపీఎం పాలనకు తాను పాతరేశానని, అదేవిధంగా లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని మట్టికరిపిస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. జాదవ్‌పూర్ యూనివర్సిటీలో ఏబీవీపీ, బీజేపీ కార్యకర్తలు గోలీ మారో నినాదాలు చేశారని, వర్సిటీలో విద్వేష నినాదాలు చేసిన వారిని అరెస్ట్ చేయాలని పోలీసులకు సూచించినట్టు ఆమె తెలిపారు.

## 597 పోస్టుల భర్తీకి సర్కార్ గ్రీన్ సిగ్నల్

(మొదటిపేజీ తరువాయి)

ఆడిట్- 02, డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ అండ్ అకౌంట్స్-06, డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ కేటగిరి2లో 25, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ జైల్స్-01, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్-01, మున్సిపల్ కమిషనర్ గ్రేడ్-2లో 01, డిప్యూటీ కలెక్టర్-12, డిజిస్ట్రిక్ట్ రిజిస్ట్రర్-03, అసిస్టెంట్ కమిషనర్ (ఎస్టి)-18, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్-01, డిజిస్ట్రిక్ట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్-03, రీజనల్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్-06 ఇలా మొత్తంగా 89 గ్రూప్ 1 పోస్టులు భర్తీ చేయనున్నారు.

ఇక, గ్రూప్-2 పోస్టుల విషయానికి వస్తే సెక్రటేరియట్, ఆర్థికశాఖలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్-23, సచివాలయం జనరల్ అడ్మిషన్స్‌లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్-161, న్యాయశాఖలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్-12, లెజిస్లేటివ్ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్-10, మున్సిపల్ కమిషనర్ గ్రేడ్3-04, డిప్యూటీ తహసీల్దార్-114, సబ్ రిజిస్ట్రార్-16, ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్-150, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్-18 ఇలా గ్రూప్-2 ద్వారా మొత్తంగా 508 పోస్టులు భర్తీ చేయనున్నారు.

## శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ

- పలు నిత్య సేవలు రద్దుచేసిన టిటిడి



తిరుమల, ఆగస్టు 28 (మనం న్యూస్): తిరుమల శ్రీవారి ఆలయ పవిత్రోత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ జరిగింది. ఈ సందర్భంగా ఉదయం యాగశాలలో హోమాలు తదితర వైదిక కార్యక్రమాలు చేపట్టారు. ఆ తరువాత సంపంగి ప్రాకారంలో వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం వేద ఘోష, మంగళవాయిద్యాల నడుమ శ్రీవారి మూలవర్లకు, ఉత్సవ మూర్తులకు, జయవిజయులకు, గరుడాళ్వారుకు, వరదరాజస్వామివారికి, వకుళమాత అమ్మవారికి, ఆనంద నిలయం, యాగశాల, విష్వక్సేనులవారికి, యోగనరసింహస్వామి వారికి, భాష్యకార్లకు, పోటు తాయారుకు, ధ్వజస్తంభం, బలిపీఠం, శ్రీభూవరాహస్వామివారికి, శ్రీ బేడి ఆంజనేయస్వామివారికి పవిత్రమాలలు సమర్పించారు.అనంతరం సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. రాత్రి 8 నుంచి 11 గంటల వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు జరుగనున్నాయి. ఈ కారణంగా ఆలయంలో కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకరణ సేవలను టీటీడీ రద్దు చేసింది. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, ఈవో ఎవి.ధర్మారెడ్డి దంపతులు, ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, పేష్కార్ శ్రీహరి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# భవిష్యత్తుకు బాటలు

(మొదటిపేజీ తరువాయి)

గర్వపడుతున్నా. వంద శాతం పూర్తి ఫీజును ప్రతి మూడు నెలలకు ఒకసారి, ఆ త్రైమాసికం అయిపోయిన వెంటనే రీయింబర్స్ చేసే కార్యక్రమం. ఏప్రిల్, మే, జూన్ మూడు నెలలకు సంబంధించిన ఫీజును పెద్ద చదువులు చదువుతున్న పిల్లల తల్లుల ఖాతాల్లోకి నేరుగా నేడు జమ చేస్తున్నాం. 17-20 సంవత్సరాల మధ్యలో ఉన్న నేటి తరం మరో 80 ఏళ్ల పాటు ఆత్మవిశ్వాసంతో ప్రపంచంతో పోటీపడాలంటే వారి ప్రయాణాన్ని, వారి జీవిత ప్రమాణాన్ని మార్చే శక్తి ఒక్క చదువుకు మాత్రమే ఉందని మనస్ఫూర్తిగా నమ్మి పిల్లల చదువుల కోసం వేగంగా అడుగులు వేస్తున్నాం. అలాంటి చదువులు పేదకుటుంబంలోని ప్రతి పిల్లాడికి అందాలని, ఆ తల్లిదండ్రులకు అప్పులపాలయ్యే పరిస్థితి రాకూడదని వందశాతం ఫీజులు తల్లుల అకౌంట్లోకి వేసే కార్యక్రమం జగనన్న విద్యా దీవెన, అదే మాదిరిగా ఆ పిల్లల చదువులకు అయ్యే ఖర్చులు మాత్రమే కాదు.. భోజన, వసతి ఖర్చుల కోసం తల్లిదండ్రులు ఇబ్బందులు పడకూడదని జగనన్న వసతి దీవెన పేరుతో ఆ కార్యక్రమాన్ని కూడా చేపట్టాం. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో ప్రతి ఐటీఐ విద్యార్థికి రూ.10 వేల చొప్పున. పాలిటెక్నిక్ చదువుతున్న పిల్లాడికి రూ.15 వేల చొప్పున, డిగ్రీ, మెడిసిన్, ఇంజినీరింగ్ తదితర కోర్సులు చదువుతున్న పిల్లలకు రూ.20 వేల చొప్పున సంవత్సరానికి రెండు దఫాల్లో ఆ పిల్లల తల్లుల ఖాతాల్లోకి జమ చేస్తున్నాం. జగనన్న వసతి దీవెన పథకంతో ఈ నాలుగేళ్ల కాలంలో అక్షరాల రూ.4,275 కోట్లు ఆ పిల్లల పెద్ద చదువుల కోసం తల్లుల ఖాతాల్లో జమ చేశాం. జగనన్న విద్యా దీవెన, జగనన్న



వసతి దీవెన కేవలం ఈ రెండే పథకాల ద్వారా పెద్ద చదువులు చదువుతున్న పిల్లలకు తోడుగా ఉంటూ, ఆ కుటుంబాలకు అండగా ఉంటూ ఈ నాలుగు సంవత్సరాల కాలంలో ఇచ్చిన సొమ్ము అక్షరాల రూ.15,600 కోట్లు అని సవినయంగా, సగర్వంగా తెలియజేస్తున్నాను. ఫీజులు మొత్తం నేరుగా కాలేజీల యాజమాన్యాలకు ఇవ్వకుండా.. పిల్లల తల్లుల ఖాతాల్లోకి జమ చేస్తున్నాం. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆ తల్లిదండ్రులు ఆ కాలేజీలకు వెళ్లి.. పిల్లలు ఎలా చదువుతున్నారని తెలుసుకోవాలి. కాలేజీల్లో విద్యా బోధన, వసతులు బాగాలేకపోతే వాటిపై ఆ కాలేజీల యాజమాన్యాలను ప్రశ్నించే హక్కు.. తల్లిదండ్రులకు ఇస్తూ విద్యా దీవెన సొమ్ము తల్లుల ఖాతాల్లో జమ చేసి వారి ద్వారానే ఫీజులు కట్టించే గొప్ప కార్యక్రమం జరుగుతుంది. డబ్బు వచ్చిన వారం, పది రోజులకు ఆ కాలేజీలకు

> ప్రతి పేద కుటుంబానికి నేటి కంటే రేపు మరింత బాగుండాలి. తల్లిదండ్రుల పేదరికం పిల్లల భవిష్యత్తుకు అడ్డురాకూడదు. విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులపాలయ్యే పరిస్థితి రాకూడదు. పేద పిల్లలు ఇబ్బంది పడకూడదనే విద్యాదీవెన తీసుకొచ్చాం. ఇది వాళ్ల భవిష్యత్తు మార్చబోయే పథకం. నాలుగేళ్ల కాలంలో ఈ పథకం ద్వారా రూ. 11 వేల మూడు వందల కోట్లు జమ చేశాం. 8 లక్షల 44 వేల 336 మంది మంది తల్లుల ఖాతాలో రూ.680 కోట్లు జమ చేస్తున్నాం. జగనన్న వసతి దీవెన కూడా పేద విద్యార్థులు కోసం అమలు చేస్తున్నాం. -సీఎం జగన్

వెళ్లి పిల్లలు ఎలా చదువుతున్నారో గమనించండి.. వసతులు ఎలా ఉన్నాయి.. బోధన ఎలా చేస్తున్నారో అడగండి.. బోధన, వసతులు సరిగ్గా లేకపోయినా ఆ కాలేజీ యాజమాన్యాలను ప్రశ్నించే హక్కు మీ అన్న మీ చేతుల్లో పెడుతున్నాడని ప్రతి అక్కకు, ప్రతి చెల్లెమ్మకు తెలియజేస్తున్నాను. వసతులు, బోధన బాగోలేకపోయినా, అధిక ఫీజులు డిమాండ్ చేసినా వెంటనే 1902 నంబర్కు ఫోన్ చేయండి.. వెంటనే ముఖ్యమంత్రి కార్యాలయం కాలేజీల యాజమాన్యాలతో మాట్లాడి తప్పిదాలు చేయకుండా కట్టడి చేస్తుంది.. యాక్షన్ తీసుకుంటుంది. ఈ అధికారాన్ని నా అక్కచెల్లెమ్మల చేతుల్లో పెట్టి ఫీజులు కట్టించే కార్యక్రమం చేస్తున్నాం.

# కేఏ పాల్ నిరవధిక నిరాహార దీక్ష




విశాఖ, ఆగస్టు 28 (మనం న్యూస్): వైజాగ్ స్టీల్ ప్లాంట్ను ప్రైవేట్పరం కాకుండా.. తన ప్రాణాలను సైతం విడిచేందుకు సిద్ధం అంటున్నారు ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కేఏ పాల్.. స్టీల్ ప్లాంట్‌ను అమ్మబోమని కేంద్రం అధికార ప్రకటన చేయాలంటూ ముందుగానే డెడ్‌లైన్ విధించారు పాల్.. స్టీల్ ప్లాంట్ విషయంలో వెనక్కి తగ్గకపోతే సోమవారం నుంచి ఆమరణనిరాహార దీక్షకు దిగుతానని ప్రకటించారు. ఆ ప్రకటనకు అనుగుణంగా ఈరోజు నిరవధిక నిరాహార దీక్షను ప్రారంభించారు కేఏ పాల్.. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపాలనే డిమాండ్తో పాల్ కన్వెన్షన్ సెంటర్లో దీక్షను మొదలుపెట్టారు.. ఇక, రానున్న ఎన్నికల్లో ప్రజాశాంతి పార్టీ విశాఖ నుంచి పోటీ చేస్తుందని ప్రకటించిన ఆయన.. విశాఖ ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దిగనున్నట్టు పేర్కొన్నారు.. ప్రజాశాంతి పార్టీతో మిగిలిన రాజకీయ పార్టీలు కలిసి వస్తే.. ఉక్కు పరిశ్రమను కాపాడటం పెద్ద కష్టం కాదంటున్నారు కేఏ పాల్. ఇక, ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలో.. 'ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు, విశాఖపట్నం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కేఏ పాల్ ఆమరణ నిరాహారదీక్ష అంటూ రాసుకొచ్చారు. మరోవైపు.. కేంద్రం మన రాష్ట్రానికి ఏమీచేయకుండా మొండి చేయి చూపించిందని ఇప్పటికే ఆరోపించారు పాల్.. మనం కట్టిన పన్నులను గుజారత్ కు తరలిస్తున్నారు.. ఒక్క స్టీల్ ప్లాంట్ ను కాపాడుకుంటే మన రాష్ట్రానికి ఉన్న అప్పులన్నీ తీరిపోతాయన్నారు. నాకు అనుమతిస్తే 4000 కోట్ల రూపాయలు నేను సమకూర్చుతానని ప్రకటించిన విషయం విదితమే.. ఇక, చంద్రబాబు, పవన్ కల్యాణ్.. నరేంద్ర మోడీతో కలిసి వెళ్తానంటున్నారు.. పవన్ ఎవరు ప్యాకేజిస్తే వాళ్లతో వెళ్తున్నారంటూ అనేకమంది విమర్శలు చేస్తున్నారు. కానీ, పవన్ నాతో చేయి కలిపితే నేను గెలిపిస్తానని పాల్ పేర్కొన్న విషయం విదితమే.. నన్ను ఎంపీగా గెలిపిస్తే గంగవరం పోర్టును సీజ్ చేస్తాను అంటూ సంచలన ప్రకటన చేసిన ఆయన.. అదానీపరం కాకుండా ఆపి తెలుగుసత్తా చూపిస్తాను.. ప్రాణం పెట్టడానికి వచ్చాను.. ప్రాణం పోయేలోపు తెలుగువారి సత్తా చూపిస్తాను అంటూ ప్రజాశాంతి పార్టీ అధినేత కేఏ పాల్ వెల్లడించిన విషయం తెలిసిందే.

# ఈసారి కూడా మాదే విజయం

న్యూఢిల్లీ, ఆగస్టు 28 (మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాజకీయం ఢిల్లీలో హీట్ పుట్టిస్తోంది.. దొంగ ఓట్ల వ్యవహారంపై కేంద్ర ఎన్నికల సంఘానికి పోటాపోటీగా ఫిర్యాదులు అందాయి.. మొదట కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి రాష్ట్రంలో ఓట్ల తొలగింపుపై టీడీపీ అధినేత చంద్రబాబు ఫిర్యాదు చేస్తే.. ఆ వెంటనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బృందం అదే విషయాన్ని కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లింది.. అంశం ఒకటే అయినా.. ఎవ్వరి వైఖరి వారికి ఉంది.. ఇక, కేంద్ర ఎన్నికల సంఘంతో భేటీ తర్వాత మీడియాతో మాట్లాడారు వైసీపీ రాస్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి.. అన్ని అంశాలను పరిశీలిస్తామని కేంద్ర ఎన్నికల సంఘం హామీ ఇచ్చిందన్నారు. దొంగ ఓట్లను తయారు చేయడంలో చంద్రబాబు వ్యవహరించిన తీరును కేంద్ర ఎన్నికల సంఘానికి వివరించామన్న ఆయన. వెన్నుపోటు పొడుస్తారు, ఎన్టీఆర్ ఫొటోకు దండ వేస్తారని చంద్రబాబుపై మండి పడ్డారు. 2015, 2016, 2017లో ఎన్ని దొంగ ఓట్లు నమోదు అయ్యాయో, మా పార్టీ సానుభూతిపరుల ఓట్లను ఏ రకంగా తొలగించారో కేంద్ర ఎన్నికల సంఘానికి వివరంగా తెలియజేశామని తెలిపారు సాయిరెడ్డి.. 60 నియోజకవర్గాల్లో ఎంత మేరకు దొంగ ఓట్లు ఉన్నాయో తెలియజేశాం. చంద్రబాబ హయాంలో నమోదైన దొంగ ఓట్లు తొలగిస్తారేమోననే ఉద్దేశంతోనే ఢిల్లీకి వచ్చారని విమర్శించారు. సాక్ష్యాలతో సహా వివరాలను అందజేశాం. అన్ని నియమ. నిబంధనలను ఏ రకంగా చంద్రబాబు దుర్వినియేగం చేశారో తెలియజేశామన్న ఆయన.. సర్వే సంస్థల ద్వారా చంద్రబాబు అభ్యంతరకర సమాచారాన్ని సేకరిస్తున్న విషయం కూడా కేంద్ర ఎన్నికల సంఘానికి తెలియజేశామని వెల్లడించారు. చంద్రబాబు ఏ మేరకు కులవాదో కూడా తెలియచేశాం. ఓటరది ఏ కులమో నమోదు చేసే పని చేస్తున్నారు. ఓటరు ఏ రాజకీయ పక్షమో కూడా సమాచారం సేకరిస్తున్నారు. ఇవన్నీ అభ్యంతరకర మైన అంశాలని ఈసీ దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు. దొంగ ఓట్లు నమోదులో చంద్రబాబు వరల్ ఛాంపియన్ అంటూ వ్యాఖ్యానించారు విజయసాయిరెడ్డి.. చంద్రబాబుతో ఈ విషయంలో ఎవరైనా పోటీ పడగలరా..? అని ప్రశ్నించిన ఆయన.. 2014 నుంచి 2019 వరకు ఏం జరిగిందో విచారణ చేయమని కోరాం.. చేస్తామని కేంద్ర ఎన్నికల సంఘం హామీ ఇచ్చిందన్నారు. దొంగ ఓట్లు ఎన్నో చేర్చినా.. మాకు 49 శాతం ఓట్లతో ప్రజలు అధికారం అప్పగించారు. వచ్చే ఎన్నికల్లో కూడా మాదే విజయమనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.. ఈసారి 51 శాతం మేరకు ఓట్లు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఓటరు కార్డుతో ఆధార్ నెంబర్ ను లింక్ చేయాలని కూడా కోరామని తెలిపారు వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి.

## రెండ్రోజుల పాటు ముంబైలో ఇండియా కూటమి భేటీ

- తదుపరి భేటీలో వచ్చే ఎన్నికలపై చర్చ
- మరో 8 ప్రాంతీయ పార్టీలను ఆకర్షించే యత్నాలు
- భేటీలో కన్వీనర్‌తో పాటు, లోగో నిర్ణయించే అవకాశం




ముంబై, ఆగస్టు 28 : వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని ఓడించడమే ప్రధాన లక్ష్యంగా 26 విపక్ష పార్టీలతో ఏర్పడిన ఇండియా కూటమి ఈనెల 31, సెప్టెంబర్ 1న ముంబైలో తదుపరి సమావేశం కావాలన ఇనిర్ణయించింది. బెంగళూరు సమావేశం తరవాత ఇప్పుడు మరోమారు భేటీ కానుండడంతో అందరి దృష్టి దానిపై పడింది. మరికొన్ని విపక్ష పార్టీలు కూడా 'ఇండియా' కూటమిలో చేరబోతున్నాయంటూ అటు జేడీయూ, ఇటు కాంగ్రెస్ బహిరంగంగానే ప్రకటించడంతో ఏయే పార్టీలు ముంబై మీట్‌లో పాల్గొనే అవకాశాలు ఉన్నాయి, ఎవరెవరితో కూటమి నేతలు సంప్రదింపులు సాగిస్తున్నారనే హాట్‌హాట్ చర్చ మొదలైంది. పంజాబ్‌లోని శిరోమణి అకాలీ దళ్ సహా మొత్తం 8 ప్రాంతీయ పార్టీలు ఇండియా కూటమితో సంప్రదింపులు జరుపుతున్నట్టు ఆయా పార్టీల సమాచారం. అయితే ఇందులో తెలుగుదేశం, బిఆర్ఎస్, వైసిపి లేనట్లుగానే భావించాలి. ఇండియా కూటమిలో చేరేందుకు నితీష్ కుమార్ సారథ్యంలోని జేడీయూతో శిరోమణి అకాలీదళ్ సంప్రదింపులు సాగిస్తోందని చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ సైతం పలు రాజకీయ పార్టీలతో చర్చలు సాగిస్తోందని తెలుస్తోంది. కొత్త భాగస్వాములను చేర్చుకోవడంపై రాహుల్‌గాంధీతో ప్రాథమిక చర్చలు జరిగినట్టు సమాచారం. ఇండియా బ్లాక్ ముంబై సమావేశంలో పలు అంశాలపై చర్చించి, తుది నిర్ణయం తీసుకోనున్నట్టు చెబుతున్నారు. లోగో, సీట్ల పంపకం సహా పలు వ్యూహాత్మక, కీలక అంశాల మీద అవగాహనకు రానున్నారు. కూటమికి సమన్వయ కమిటీ నియామకం, కన్వీనర్ ఎన్నిక కూడా జరిగే వీలుంది. ఆయా పార్టీలకు చెందిన అగ్రనేతలు సంయుక్తంగా ర్యాలీలు నిర్వహించడంపై కూడా సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. 11 మంది సభ్యులతో కమిటీగా ఏర్పడి, గాంధీ జయంతి తర్వాత దేశవ్యాప్తంగా సంయుక్త విపక్ష పార్టీల ర్యాలీలను గణనీయంగా నిర్వహించనున్నారు. ముంబై సమావేశంలో 'ఇండియా' కూటమి కన్వీనర్‌గా ఎవరిని ఎంపిక చేసే అవకాశం ఉందనే అంశంపై కూడా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కన్వీనర్ బాధ్యత జేడీయూ చీఫ్, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌కు అప్పగించే అవకాశాలున్నాయని బలంగా వినిపిస్తుండగా, తాను ఏ పదవి కోరుకోవడం లేదని నితీష్ సోమవారం ప్రకటించారు. వేరే నేతకు ఆ బాధ్యత అప్పగించాలని కూడా సూచించారు. దీంతో కూటమి కన్వీనర్‌గా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పేరు కొత్తగా తెరపైకి వచ్చింది.



## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు

(మొదటిపేజీ తరువాయి)

రాలేదు. ఇప్పటివరకు రాష్ట్రంలో నాలుగైదు ఎన్నికలు జరిగాయి. నకిలీ ఎపిక్ కార్డులు ప్రింట్ చేస్తు న్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఈసీని కోరినా పట్టించుకోవడం లేదు. ఓట్ల తొలగింపుపై కోర్టుకు కూడా వెళ్లాం. స్థానిక, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నకిలీ ధ్రువపత్రాలతో ఓట్ల నమోదు చేశారు. రాష్ట్రంలో జరిగిన అన్ని ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. మా హయాంలో ఎప్పుడూ ఇలాంటి చెత్త పనులు చేయలేదు. ఓట్ల అక్రమాలపై ప్రశ్నించే వారిని కేసులతో వేధిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ఢిల్లీకి వచ్చా. రాష్ట్రంలో జరుగుతున్న అక్రమాలను ఈసీకి వివరించా. ఆధారాలతో సహా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాం. మేం ఇచ్చిన వివరాలు వాస్తవమా? వైసీపీ ఇచ్చినవి వాస్తవమా? తేలాలి. ఓటర్ల వ్యక్తిగత డేటా వాలంటీర్లకు ఎందుకు? ఓటర్ల వ్యక్తిగత డేటాను ప్రైవేటు సంస్థలకు ఇస్తున్నారు. ఏపీలో జరుగుతున్న ఓట్ల అక్రమాలు దేశంలో ఎక్కడా లేవు. ఎన్నికల కమిషన్ అధికారులు ఏపీకి వచ్చి ఓట్ల అక్రమాలు పరిశీలించాలి. పూర్తిస్థాయి కమిటీ వేసి ఏపీలో ఓట్ల అక్రమాలపై దర్యాప్తు చేయాలి. ఎన్నికలకు ముందే అన్నీ సరిచేయాలని ఈసీని కోరుతున్నాం అని చంద్రబాబు వెల్లడించారు.

## పాఠశాలల్లో సెల్‌ఫోన్ల నిషేధం

(మొదటిపేజీ తరువాయి)

తీసుకుంది. ఈ నిర్ణయం తీసుకునే ముందు ఉపాధ్యాయ సంఘాలు, ఇతర వర్గాలతో చర్చించామని.. ఆ తర్వాత ఉత్వర్వులు విడుదల చేసినట్లు విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్ తెలిపారు.

## ఆర్టికల్ 370 రద్దుకు వ్యతిరేకంగా వాదనలు

- కాశ్మీర్ లెక్చరర్ అహ్మద్ భట్‌పై వేటు
- వ్యవహారంపై వివరాలు కోరిన సుప్రీం

న్యూఢిల్లీ, ఆగస్టు 28 : ఆర్టికల్ 370 రద్దుకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టులో నేరుగా వాదించిన జమ్ముకశ్మీర్ ప్రభుత్వ లెక్చరర్‌పై సస్పెన్షన్ వేటు పడింది. జమ్ముకశ్మీర్‌లో రద్ద యిన ఆర్టికల్ 370 ని సవాల్ చేస్తూ దాఖలైన పలు పిటిసన్లపై సుప్రీం కోర్టులో రోజువారీ విచారణ కొనసాగుతోంది. జమ్ముకశ్మీర్ విద్యా విభాగానికి చెందిన లెక్చరర్ జహూర్ అహ్మద్ భట్ కూడా ఈ రద్దును వ్యతిరేకిస్తూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమం లోనే ఆగస్టు 24న ఆయన విచారణకు హాజరయ్యారు. స్వయంగా లా డిగ్రీ పట్టా కలిగిన భట్, తన పిటిషన్‌పై తానే వాదనలు వినిపించుకున్నారు. అయితే ఇది జరిగిన మరుసటి రోజే భట్ విధుల నుంచి సస్పెండ్ అయ్యారు. ఈమేరకు ఆగస్టు 25న జమ్ముకశ్మీర్ విద్యా విభాగం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో సోమవారం విచారణ సందర్భంగా సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ ఈ విషయాన్ని కోర్టు దృష్టికి తెచ్చారు. దీంతో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించింది. ఆయనను ఎందుకు సస్పెండ్ చేశారో కనుక్కోవాలంటూ అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి, సొలిసిటర్ జనరల తుషార్ మెహతాను ఆదేశించింది. వెంటనే జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్‌తో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించింది. దీనికి ఎస్జీ తుషార్ మెహతా స్పందిస్తూ లెక్చరర్ సస్పెన్షన్ వెనుక పలు కారణాలు ఉన్నాయని తెలిపింది. ఆయన తరచూ విభిన్న కోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేస్తున్నారు. ఆ విషయాలన్నీ కోర్టుకు సమర్పిస్తాం అని తెలిపారు.

## దశరథన్‌పై చర్యలు తీసుకోండి

- కుప్పం హిందు పరి రక్షణ సమితి సభ్యులు ,నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ సభ్యులు



కుప్పం, ఆగస్టు 28, మనం న్యూస్ : కుప్పంమండలం సంబంధించి నూలుకుంట జడ్పీ ఉన్నత పాఠశాలలో మత బోధకుడిలా వ్యవహరిస్తున్న సోషల్ టీచర్ దశరథన్‌పై చర్యలు తీసుకో వాలంటూ కుప్పం హిందూ పరిరక్షణ సమితి సభ్యులు నేషనల్ హ్యూ మన్ రైట్స్ కమిషన్ సభ్యులు సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులురఘుకు ఫిర్యాదు చేశారు. పాఠశాలలో ఇటీవల జరిగిన ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో విద్యార్థులకు దేశభక్తి గురించి చెప్పాల్సింది పోయి జాతీయ జెండాను పట్టుకుని మత బోధకుడిలా తీవ్ర వ్యాఖ్యలు చేసిన దశరథన్ పై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేశారు ఇటీవల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న రమ్య అనే విద్యార్థిని ఆత్మ హత్య చేసుకోవడం అత్యంత బాధాకరమని అయితే సోషల్ టీచర్ వేధించడంతోనే తాను ఆత్మహత్య చేసుకున్నట్లు సెల్ఫీ వీడియోతో పాటు సూసైడ్ నోట్ రాసిన విషయాన్ని సైతం ప్రస్తావించారు. ప్రభుత్వ పాఠశాలలో మత బోధనలు ఎలా చేస్తారంటూ హెచ్ఎం ను ప్రశ్నించారు. టీచర్ దశరథన్‌పై చర్యలు తీసుకోవాలంటూ ఈ సందర్భంగా హెచ్ఎం కు వినతి పత్రాన్ని అందజేశారు.

## మొగిలి ఆలయంలో సర్ప దోష నివారణ పూజలు



బంగారుపాలెం, ఆగస్టు 28, మనం న్యూస్: శ్రీ స్వయంగా వెలిసిన మొగలి రేశ్వర స్వామి ఆలయంలో సోమవారం 7.30.. నుండి 9 గంటల వరకు ముగిలేశ్వర స్వామి ఆలయంలో సర్ప దోష నివారణ పూజలు ధర్మకర్త ఎం.బి విజయ్ కుమార్. కార్యనిర్మాధికారి మునిరాజు తెలిపారు. గంగాధరం గురుకుల. దండుపాన్ని గురువులు. అష్టేశ్వర్ గురుకులు. సోమేశ్వర గురుకులు. ఆలయాన్ని శుభ్రపరచి ఆలయానికి తరలివచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి బంగారుపాలి మండలం లోని మొగిలి. మొగిలి వారి పల్లి. బంగారు పాల్యం. కీర మంద. కేజీ సత్రం. గుండ్ల కట్ట మించి. జిల్లాలోని చిత్తూరు. పలమనేరు. వీకోట. బైరెడ్డిపల్లి. శాంతిపురం. కుప్పం. తదితర మండలాలు ఉండే కాక జిల్లాలోని తిరుపతి. అన్నమయ్య జిల్లా. రాష్ట్రం గాని రాష్ట్రంలో తమిళనాడు. కర్ణాటక.రాష్ట్రాల నుండి మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సర్ప దోష నివారణ పూజలతో పాటు ప్రత్యేక పూజలు అభిషేకంచారు. ఆలయానికి తరలివచ్చిన భక్తులకు ఆలయ సిబ్బంది మధు. కుమార్. పసుపు కుంకుమ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

## టీడీపీ మేనిఫెస్టో పంపిణీ



తొట్టంబేడు, ఆగస్టు 28, మనం న్యూస్ : మండలం లోని పూడి, కాసారం, చియ్యవరం గ్రామ పంచాయతీ లలో సోమవారం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో ను పంపిణీ చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇంచార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో మహా శక్తి కార్యక్రమం నిర్వహించి మేనిఫెస్టో లోని విష యాలను ఇంటింటికి వెళ్లి వివరించారు.మేనిఫెస్టో కరప త్రా లు పంచి పెట్టారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు, రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, చెంచ య్య నాయుడు, రవీంద్రనాద్ రెడ్డి,మునిరజా నాయుడు,ప్రతాప్ రెడ్డి,నియో జకవర్గ మహిళా అధ్యక్షురాలు గాలి కృష్ణవేణి,మండల మహి ళ అధ్యక్షు రాలు రమాదేవి,పట్టణ మహిళా అధ్యక్షురాలు సుమతి,బి సి సెల్ రాష్ట్ర కార్యదర్శి రేణుకమ్మ,అనిత,కుమారి,రమణమ్మ, శ్రీలక్ష్మి ,తులసి, పద్మ, ద్రాక్షయని,శంతమ్మ, పద్మ,సునీమా, చంద్రకళ, రత్న మ్మ,చెత్తమ నాయుడు, పురుషోత్తం నాయుడు, శేషమ నాయుడు, చక్రి,భాస్కర్ నాయుడు, చంద్రారెడ్డి, నెలబల్లి సునీల్,చింతగింజల సునీల్, రవీంద్ర నాద్, మునిరజా మరియు ప్రజలు పాల్గొన్నారు.

## ఉచిత విద్యుత్‌కు మంగళం పాడుతున్న జగన్



శ్రీకాళహస్తి, ఆగస్టు 28, మనం న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రైతుల ఉచిత విద్యుత్ పథకానికి మంగళం పాడేలా ఉన్నా దని సీపీఎం పట్టణ బాధ్యుడు గంధం మణి విమర్శించారు. విద్యుత్ పోరాట అమరవీరుల సంస్మరణ సభను సోమవారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో నిర్వహించారు. అమర వీరులకు జోహార్లు అర్పించారు. చంద్రబాబు నిరంకుశ వైఖరి కారణంగా ఆనాడు సిపిఎం కార్యకర్తలు విద్యుత్ పోరాటంలో అశువులు బాసారని మణి గుర్తు చేశారు. వారి ప్రాణ తాగ్యాల ఫలితమే చంద్రబాబు అధికారం కోల్పోయారనీ, ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్తు పథకాన్ని అందించారని గుర్తు చేశారు. అయితే ఆయన వారసుడుగా అధికారంలోకి వచ్చిన జగన్ చంద్రబాబుకు ఏమి తీసిపోనట్లుగా నాలుగేళ్లలో ఎనిమిది సార్లు కరెంటు చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచాడని మండిపడ్డారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించి ఉచిత విద్యుత్ పథకానికి మంగళం పాడేందుకు కేంద్రంతో చేతులు కలిపి కుట్ర చేస్తున్నాడని ధ్వజమెత్తారు. ప్రజలంతా ఒక్క తాటిపై జగన్ చేపడుతున్న విద్యుత్ సంస్కలను అడ్డుకోవాలని పిలుపు నిచ్చారు. పెనగడం గురవయ్య, రాజా తదితరులు పాల్గొన్నారు.

# నెమోకల్చర్ ఆఫ్ ఇండియా అనే అంశంపై ఉపన్యాస కార్యక్రమం





కుప్పం, ఆగస్టు 28, మనం న్యూస్: ద్రావిడ విశ్వవిద్యాలయం జానపద గిరిజన అధ్యయన శాఖాధ్యక్షులు ఆచార్య కె.శ్యామల ఆధ్వర్యంలో రిటైర్డ్ ప్రొఫెసర్ పి.సుబ్బాచారి ఆర్థిక సాయంతో ఆచార్య బిరుదురాజు రామరాజు స్మారకార్థం నెమో కల్చర్ ఆఫ్ ఇండియా'' అన్న అంశంపై డీన్ ఆచార్య ఎమ్.ఎన్.వెంకటేశ అధ్యక్షతన ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాన్ని వర్శిటీ ఎమెనో భవనంలో సోమవారం ఉదయం నిర్వహించారు. ఈ ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమానికి హైదరాబా ద్ ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజస్ యూనివర్శిటీ ఇంగ్లీష్ లిటరేచర్ విభాగం ఆచార్య డి.వెంకటరావు పాల్గొని ప్రసంగిస్తూ... భారతీయ సంస్కృతి గురించి అధ్యయనం చేసేందుకు పాశ్చాత్యులు నిర్దేశించిన విధివిధానాలను, వారి సంస్కృతులకు సరిపోయే చట్రాలకు లోబడి మనం పరిశోధనలు చేస్తున్నామని అన్నారు. ఎందుచేతనంటే ఇప్పటి వరకు ఏ భారతీయ విమర్శకులు ఇటువైపు దృష్టిసారించలేదని అన్నారు. యూరోపియన్ లెగసీనే అనుసరిస్తున్నామని మన భారతీయ సంస్కృతికి భిన్నమైనదని, తదనుగుణంగా మనం ఎన్నో మార్పులు చేయాల్సిన అవసరం గురించి పేర్కొన్నారు. ప్రతి ఒక్క జాతికి ఒక విభిన్నమైన సంస్కృతి ఉంటుందని, వారు తమ తర్వాతి తరాలకు అందిస్తారన్నారు. కమ్మరి, కొలిమి, సాలెల మగ్గం, ప్రతిది తమ ప్రత్యేకతను నిలుపుకుంటుందని అన్నారు. ప్రస్తుతం మనం అధ్యయనం చేస్తున్న ప్రివెలెంట్ మోడల్స్ అన్నీ కూడా యూనిపియన్ బ్యాగ్రౌండ్తో రూపొందించబడినవేనని పేర్కొన్నారు. అందుకుని మేధావులు పునరాలోచించాలని అన్నారు. ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని మౌఖిక సాహిత్యాన్ని కూడా డిజిటలైజేషన్ చేయడం జరుగుతుందని, నాగ, మైతేయి వంటి అనేక ఆదీవాసీ తెగలకు సంబంధించిన అపురూపమైన సాహిత్య సందప అందుబాటులో ఉందని, జాంబపురాణం, ఒగ్గుకథ, బుర్రకథ వంటి అనేక కథలు మరెన్నో సేకరించి పరిశోధించాల్సిన ఆవశ్యకతను తెలిపారు. పైవన్నీ కూడా నృత్యరూపకాలు లాగా ప్రదర్శించబడతాయని, పూర్వం తాళపత్ర గ్రంథాలలో కూడా లభ్యంకాని మన పూర్వీకుల జ్ఞానం సేకరించి బద్రపరచాల్సిన ఆవశ్యకతను గురించి తెలిపారు. చతుష్షష్ఠి కళల గురించి ప్రస్తావిస్తూ మన చరిత్రకు సంబంధించి విషయ పరిజాబఒనాన్ని పెంపొందించుకోవాలంటే మన పూర్వీకులకున్న సృజనాత్మక ప్రేరణ గురించి తెలుసుకోవాలన్నారు. కొన్ని కళలకు మానవ శరీరమే ఒక మాధ్యమంగా పనిచేస్తుందన్నారు. తెయ్యం' నృత్యం గురించి ప్రస్తావిస్తూ హావభావాలను ప్రకటితం చేయటంతో పాటు, ఆ నృత్యం ప్రదర్శించేందుకు ఉపయోగించి దుస్తుల బరువు కూడా అంచనా వేయగల శక్తి సామర్థ్యాలు కలిగివుండాలని, మనం ఇంత వరకు పాశ్చాత్యుల నుండి అరువు తెచ్చుకున్న వాటిలోనే అధ్యయనం చేస్తున్నామని, ఇకనైనా పునరాలోచించాలని కోరారు. అతిథిగా పాల్గొన్న వర్శిటీ రెక్టార్ ఆచార్య టి.అనురాధ మాట్లాడుతూ... వర్శిటీలో జనపద శాఖ ఏర్పాటు చేసేందుకు ఆచార్య బిరుదురాజు రామరాజు గారు ఎంతో కృషి చేశారన్నారు. వర్శిటీలో జానపద శాఖ భవనం సైతం ట్రైబల్ డెవలప్మెంట్ విభాగం వారు ఇచ్చిన ఆర్థిక సాయంతో ఎంతో అందంగా నిర్మించుకున్నామని అన్నారు. ప్రస్తుత సమాజంలో చదివిన అనంతరం వెంటనే ఉద్యోగాలు వచ్చే సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంజనీరింగ్ వాటిపైనే ఎక్కువ దృష్టి సారిస్తున్నారన్నారు. అయితే వారికి వ్యక్తిత్వ వికాసం, మనో వికాసం వంటివి ప్రస్తుత విద్యార్థుల్లో కొరవడిరదని అన్నారు. చరిత్ర, కల్చర్, లిటరేచర్ లాంటివి విద్యార్థులకు ప్రస్తుతం బోధించడం లేదని, కేవలం వేలల్లో, లక్షల్లో సంపాదించడమే లక్ష్యంగా పెట్టుకుని విద్యార్థులు ముందుకెళ్తున్నారని అన్నారు. కావున ప్రస్తుతం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, మనో వికాసం కలిగేలా చరిత్ర, కల్చర్, జానపదం, లిటరేచర్ వంటివి బోధించేందుకు మనవంతు ప్రయత్నాలు చేయాలన్నారు. అతిథిగా పాల్గొన్న రిజిస్ట్రార్ ఆచార్య ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... పల్లెల్లో నివసించేవారు జానపదులని, వారికి సంబంధించిన విషయాలను వెలుగులోకి తీసుకురావడానికి మొట్టమొద టి సారిగా కృషి చేసిన వ్యక్తి ఆచార్య బిరుదురాజు రామరాజు గారని అన్నారు. ఆయన పరిశోధనలు చేసిన కాలం వేరని, ప్రస్తుత పరిస్థితులు, అవకాశాలు వేరన్నారు. ఆ రోజుల్లో కనీసం చిన్న టేపురికార్డరు కూడా లేదని, ప్రస్తుతం ఒక సెల్ఫోన్తో రికార్డులు, ఫోటోలు, టార్చ్లైట్లు వంటివి ఉపయోగిస్తున్నామన్నారు. ఎలాంటి వసతులు లేనటువంటి కాలంలో ఆయన స్వతహాగా సైకిల్, బస్సు వంటి వాటిపై వెళ్ళి జానపద సాహిత్యానికి సంబంధించి ఎంతో సమాచారాన్ని సేకరించారన్నారు. ప్రస్తుతం క్షేత్రపర్యటనలు చేయకుండానే ఇంటర్నెట్ ద్వారా దొరుకుతున్నాయని అన్నారు. పరిశోధన సక్రమంగా రావడానికి ఆయన చేసిన క్షేత్రపర్యటనలకు వెళ్ళి కష్టనష్టాలను ఓర్చుకుని పరిశోధనలు చేసిన విషయాలను ప్రస్తుత పరిశోధకులు ఆదర్శంగా తీసుకొని పరిశోధనలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యేక ఆ హ్వానితులుగా పాల్గొన్న రిటైర్డ్ ప్రొఫెసర్ పి.సుబ్బాచారి మాట్లాడుతూ... 1951లో మొట్టమొదటి సారిగా జానపద సాహిత్యంపై పరిశోధనలు చేసేందుకు ఆచార్య బిరుదురాజు రామరాజు ప్రయత్నం చేస్తే అప్పుడు జానపద సాహిత్యం మీద పరిశోధనలేంటని విమర్శలు వచ్చాయన్నారు. 1952లో మరళా జానపద సాహిత్యం గొప్పదనంపై వివరించి పిహెచ్.డి రిజిష్టర్ చేసుకుని పరిశోధనలు చేశారన్నారు. ఆయన జానపదంతో పాటు తెలుగు భాష, సంస్కృతంలో విశిష్టమైన గొప్ప పరిశోధకులని అన్నారు. ఈయన ఉర్దూ తెలుగు డిక్షనరీ కూడా రాశారన్నారు. అదేవిధంగా రిటైర్డ్ ప్రొఫెసర్ పి.సుబ్బాచారి గారి రేవు తిరగబడితే'', తెలుగింటి జానపద కథలు'' పుస్తకాలని ఈ సందర్భంగా ఆచార్య కె.శ్యామల, రిటైర్డ్ ప్రొఫెసర్ జె.వి.సత్యవాణిలు పరిచయం చేశారు. అనంతరం ప్రత్యేక ఉపన్యాసకులుగా విచ్చేసిన ఆచార్య డి.వెంకట రావు గారిని వర్శిటీ తరపున రెక్టార్ ఆచార్య టి.అనురాధ, రిజిస్ట్రార్ ఆచార్య ఎ.కె.వేణుగోపాల్ రెడ్డిలు ఘనంగా శాలువాలు, పూలమాలలతో సత్కరించి జ్ఞాపకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు మరియు పిఆర్ ఓ దుర్గ ప్రవీణ్ పాల్గొన్నారు.

# ఇసుకతో కోట్లాది రూపాయల దోపిడీ

- గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టుల తీర్పులు భేఖాతార్
- టీడీపీ సత్యాగ్రహ దీక్ష



చంద్రగిరి ,ఆగస్టు 28, మనం న్యూస్ : ఏపీలో అధికార వైసీపీ ఇసుకతో కోట్లాది రూపాయల దోపిడీకి పాల్పడుతోందని టీడీపీ ఆరోపిస్తూ 3 రోజుల నిరసన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా చంద్రగిరి మండలం, రెడ్డివారిపల్లెలోని స్వర్ణముఖి నదిలోని ఇసుక రీచ్ వద్ద ఆ పార్టీ నేతలు మొదటి రోజైన సోమవారం మండల పార్టీ అధ్యక్షులు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, ఈశ్వర్ రెడ్డిల ఆధ్వర్యంలోసత్యాగ్రహ దీక్ష చేపట్టారు. 25 అడుగుల పైగా వేలాది టన్నుల ఇసుకను లోడివేసిన గుంతల చుట్టూ టిడిపి జెండాలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ విధించిన నిషేధాజ్ఞలను, సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పును పట్టించుకోకుండా ఇసుక అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపించారు. తిరుపతి రూరల్ మండలం పార్టీ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ పులివర్తి నాని సూచనలతో ఇసుక దోపిడీపై 28,29,30వ తేదీలలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మొదటి రోజు సత్యాగ్రహ దీక్ష, రెండవ రోజు తాశీల్దార్ మరియు పోలీసులకు వినతిపత్రం అందజేయడం జరుగుతుందన్నారు. మూడవ రోజు మైనింగ్ కార్యాలయల ముట్టడి కార్యక్రమం ఉంటుందన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా 45 వేలకోట్ల రూపాయల మేర ఇసుక దోపిడీ జరిగిందన్నారు. ప్రతి రోజూ కోట్ల రూపాయలు ఇసుకలో కొల్లగొడుతీన్నారని ఆరోపించారు. చంద్రగిరిలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు ఇసుక అక్రమ రవాణాను పాల్పడుతున్నా రని అన్నారు. కొంత కాలం క్రితం ఇక్కడే ఇసుక గుంతలో పడి ఓ విద్యార్థి మృతి చెందాడని గుర్తు చేశారు. జయప్రకాష్ పవర్ వెంచర్స్ లిమిటెడ్ వారికి లీజు సమయం ముగిసినా స్థానిక నాయకుల సహకారంతో యధేచ్ఛగా దోపిడి చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రమేష్ రెడ్డి, హేమంబరధర్ రావు, బిరుదాల భాస్కర్ రెడ్డి, మునిశేఖర్, ఏజిపల్లి బాల, భాస్కర్, సునీల్, నాగరాజు నాయుడు,రాకేష్ చౌదరి, సోము, మనోహర్, సింగు సుధా, సునితా, ముంతాజ్, కళావతి, పెద్ద ఎత్తున కార్యకర్తలు,యువత, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర టెన్నిస్ పోటీలలో శ్రీకాళహస్తి విద్యార్థుల ప్రతిభ



శ్రీకాళహస్తి, ఆగస్టు 28, మనం న్యూస్ : గుంటూరులో జరిగిన రాష్ట్ర స్థాయి టెన్నిస్ పోటీలలో శ్రీకాళహస్తి విద్యార్థులు తమ ప్రతిభ ను కనభరచారు. ఈ పోటీలలో అండర్-14, అండర్-16 విభాగ ంలో అన్నదమ్ములు విజేతలుగా నిలిచి అరుదైన ఘనతను సాధి ంచారు. గుంటూరులోని ఎన్టీఆర్ స్టేడియంలో నిన్న(ఆదివారం) ఆంధ్రప్రదేశ్ ఓపెన్ టెన్నిస్ టోర్న మెంటు అండర్-12, అండర్-14, అండర్-16 బాలబాలికల విభాగంలో జరిగింది. ఈ టోర్నమెంట్ లో శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన అన్నదమ్ములు బి.కరుణ్ కుమార్, బి.జయసాయి కుమార్ లతోపాటు, సీహెచ్ చైతన్యశ్రీ లు పాల్గొన్నారు. అండర్-16 బాలుర విభాగంలో జరిగిన పోటీలలో కరుణ్ కుమార్ ఉత్తమ ప్రతిభ కనభరచి విన్నర్ గా నిలిచాడు. అతని తమ్ముడు జయసాయి కుమార్ అండర్-14 బాలుర విభాగంలో తన ప్రతిభతో విజయకేతనం ఎగురవేశాడు. అలాగే సీహెచ్ చైతన్య శ్రీ అండర్-16 బాలికల విభాగంలో రన్నర్ గా నిలిచింది. ఈ ముగ్గురు క్రీడాకారులు శ్రీకాళహస్తి శుకబ్రహ్మాశ్రమం సమీపంలోని క్లాసిక్ టెన్నిస్ అకాడమిలో కోచ్ మునికృష్ణారెడ్డి వద్ద శిక్షణ తీసుకుంటూ ఉన్నారు. కరుణ్ కుమార్ స్థానిక విక్రమ్ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం, జయసాయి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి, చైతన్య శ్రీ రత్నం పాఠశాలలో చదువుతోంది. ప్రస్తుతం జరిగిన ఏపీ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంటులో తమ ప్రతిభతో విజయం సాధించి బహుమతులను సొంతం చేసుకోవడం పట్ల ఆయా విద్యాసంస్థల అధ్యాపకులు, ఉపాధ్యాయులతోపాటు కోచ్ మునికృష్ణారెడ్డి ఆ క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే శిక్షణ తీసుకుంటున్న తోటి క్రీడాకారులు తమ అభినందనలు తెలిపారు.

## సిఎం జగన్మోహన్ రెడ్డిని నమ్ముకుంటే భిక్షం ఎత్తుకోవాల్సిందే

- నగిరిలో రోజా చేసిన విమర్శలపై భగ్గుమన్న జనసేన పార్టీ
- గతంలో రోజా స్థితి ఏంటినేడు మంత్రిగా హోదా స్థాయిని ప్రశ్నించిన జనసేన కిరణ్ రాయల్




తిరుపతి ప్రెస్‌క్లబ్, ఆగస్టు 28, మనం న్యూస్: రాష్ట్ర సీఎం జగన్ మోహన్ రెడ్డి నగిరి పర్యటనలో భాగంగా విద్యా దీవెన కార్యక్రమంలో పాల్గొనడానికి వస్తే, సీఎం మెప్పు పొందడానికి మంత్రి రోజా ప్రతి పక్షాలను విమర్శిస్తూ జనసేన పార్టీని విమర్శస్తు.. జగనన్నను నమ్ము కుంటే కుటుంబం చల్లగా ఉంటుందని అనడం పట్ల జనసేన పార్టీ నేతలు కిరణ్ రాయల్, ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో సోమ వారం మీడియాతో వీరు మాట్లాడుతూ రోజా అవ్వకు ఎన్నిసార్లు తాము చెప్పినా బరితెగించి విమర్శలు చేయడం తగదని హెచ్చరించారు. నిజానికి చెప్పాలంటే, జగనన్నను నమ్ముకుంటే ఇసుకను అమ్ముకోవచ్చు నని భారీ విమర్శలు చేశారు, ఈసారి రోజాకు వైకాపాలో సీటు లేదని ఇచ్చే అవకాశం ఉంటే సీఎం జగన్ నగిరిలో ఈరోజు ప్రకటించే వార న్నారు. కానీ ఒకటి నిజమని, నూరు ఎకరాల గంజాయి తోటను రోజ కు ఇచ్చి ఒకవేళ నెక్స్ట్ ఫ్యాన్ పార్టీ వస్తే గంజాయి బిజినెస్ చేసుకునేలా ప్లాన్ చేసి ఉంటారన్నారు, ఈ వ్యాపారం రోజాకి కరెక్ట్ అన్నారు. తమ జనసేనాని పవన్ కళ్యాణ్ సినిమాల గురించి మాట్లాడే ముందు రోజా ఎక్కడి నుంచి వచ్చిందో చెప్పాలన్నారు, సినిమాల్లో రోజా ఎదగడానికి ఎన్ని బాగోతాలు చేసిందో గుర్తుతెచ్చుకోవాలన్నారు. గతంలో జగనన్నను నమ్ముకుని ఐఏఎస్ అధికారులు శ్రీలక్ష్మి తో పాటు ఎంతోమంది జైలుకెల్లారన్నారు. రోజు కో కారు ఇల్లు కొనే రోజా, నీ అవినీతి ఆస్తి ఎంతో మా దగ్గర చిట్టా ఉందని హెచ్చరించారు. మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ మీడియా సమావేశంలో నగర అధ్యక్షుడు రాజారెడ్డి .రాజామోహన్, హేమ కుమార్, రాజేష్ ఆచారి, మునస్వామి, కిషోర్, రమేష్ , ఆది, మధు పాల్గొన్నారు.

## రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ముఖ్యమంత్రికి ఘనస్వాగతం



తిరుపతి, ఆగస్ట్ 28, మనం న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి నేడు చిత్తూరు జిల్లా నగరి బహిరంగ సభ వేదిక నుండి జగనన్న విద్యా దీవెన పథకం కింద రాష్ట్రంలోని 2022- 23 విద్యా సంవత్సరానికి చెందిన మూడవ త్రైమాసికానికి (ఏప్రిల్23- జూన్23) చెందిన ఫీజు రీయింబర్స్మెంట్ ఆర్థిక సాయాన్ని అర్హులైన విద్యార్థుల తల్లుల ఖాతాలలో జమ చేసే రాష్ట్ర కార్యక్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో నేటి సోమవారం ఉదయం 09.54 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రికి ఘన స్వాగతం లభించింది. వీరి వెంట రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున ఉన్నారు. రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి వర్యులు శ్రీ పెద్ది రెడ్డి రామ చంద్రా రెడ్డి, ఎమ్మెల్సీలు బల్లి కళ్యాణ చక్రవర్తి, సిపాయి సుబ్రమణ్యం, తిరుపతి జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, జెసి డి కె బాలాజీ, నగరపాలక సంస్థ కమిషనర్ హరిత, స్థానిక ఎమ్మెల్యే మరియు టిటిడి చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, తిరుపతి పార్లమెంటు సభ్యులు గురుమూర్తి, సూల్లూరు పేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, నేదురుమల్లి రాం కుమార్, తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ శిరీష, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి, శ్రీకాళహస్తి ఆర్డీవో రామారావు, తదితరులు గౌ. ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## ఆర్గానిక్ కూరగాయలు అందించండి

- దాతలతో టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి సమావేశం



తిరుమల,ఆగస్ట్ 28, మనం న్యూస్: తిరుమల శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తుల కు వడ్డించేందుకు అన్నప్రసాదాల తయారీకి గాను క్రమంగా ఆర్గానిక్ కూరగాయల సరఫరాను పెంచాలని టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి దాతలను కోరారు. తిరుమల అన్నమయ్య భవనంలో సోమవారం సాయంత్రం కూరగాయల దాతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ సెప్టెంబరు 18 నుండి 26వ తేదీ వరకు శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు, అక్టోబరు 15 నుండి 23వ తేదీ వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు ఉండడంతో భక్తులకు రుచికరమైన అన్నప్రసాదాలు అందించేందుకు అన్ని రకాలకూరగాయలుసరఫరా చేయాలని కోరారు. దాతలు ఎంతో సహకారం అందిస్తున్నారని, 2004వ సంవత్సరం నుండి నిరంతరాయంగా కూరగాయల సరఫరా జరుగు తోందని వివరి ంచారు. తాజా కూరగాయలు సరఫరా చేస్తుండడంతో అన్నప్రసాదాలు రుచికరంగా, నాణ్యంగా ఉంటున్నాయన్నారు. ఆర్గానిక్ కూరగాయలతో వంట రుచికరంగా ఉండడంతో పాటు ఆరోగ్యకరమని తెలిపారు. గతేడాది బ్రహ్మోత్సవాలకు 1.14 లక్షల కిలోల కూరగాయలు విరాళంగా అందాయని, ఈ ఏడాది మరింత పెంచాలని కోరారు. అనంతరం దాతలకు శ్రీవారి ప్రసాదం అందించి శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో అన్నప్రసాదం డెప్యూటీ ఈవో రాజేంద్ర, క్యాటరింగ్ ప్రత్యేకాధికారి జిఎల్ఎన్. శాస్త్రి, ఏఈవోలు గంగాధర్, శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి వచ్చిన 22 మందికూరగాయలదాతలు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై చర్యలు తీసుకోండి

- టీడీపీ నేతల హెచ్చరిక

తొట్టంబేడు, ఆగస్టు 28, మనం న్యూస్: ఇసుక అక్రమ రవాణాపై చర్యలు తీసుకోకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని తెలుగుదేశం పార్టీ నేతలు హెచ్చరించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం వారు తొట్టంబేడు మండలంలోని పెన్నలపాడు వద్ద స్వర్ణముఖినదిలో గల ఇసుక రీచ్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో ఇసుక మాఫియా రెచ్చిపోతోందనీ అధికార పార్టీ నేతలు స్వర్ణముఖినది నుంచి ఇసుక పెద్ద ఎత్తున అక్రమ రవాణా చేస్తున్నారని అన్నారు.శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి పోషిస్తుడన్నారు. తొట్టంబేడు మండలం పెన్నలపాడు వద్ద ఇసుక రీచ్ అనుమతి రద్దు అయినప్పటికీ అధికార పార్టీ నేతల అండతో విచ్చలవిడిగా తరలిస్తున్నారన్నారు. ఇసుక రీచ్ విషయంలో కాంట్రాక్టరు నిబంధనలు పాటిం చడం లేదనీ చెప్పారు.పరిమితికి మించి ఇసుక తోడేస్తున్నప్పటికీ అధికార యంత్రాంగం చర్యలు తీసుకోక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. పరిమితికి మించి ఇసుక తోడేయడం వలన భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయన్నారు. ఏర్పేడు మండలం కోబాక సమీపంలో స్వర్ణముఖినదిలో ఇసుక రీచ్‌కు అనుమతి ఇస్తారని తమ దృష్టికి వచ్చిందని. అక్కడ అనుమతి ఇస్తే టీడీపీ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఇప్పటికే పెన్నలపాడు ఇసుక రీచ్‌లో నిబంధనలకు విరుద్ధంగా యంత్రాలతో ఇసుక తవ్వుతూ లారీల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారన్నారు. ఈ లారీలు కారణంగా రోడ్లు ధ్వంసం అవుతున్నాయని అన్నారు. ఇసుక



అక్రమ రవాణా ఆపకపోతే నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం టీడీపీ ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్, కార్పోరేటరు ముని క్రిష్ణ, తొట్టంబేడు మండల అధ్యక్షులు గాలి మురళీ నాయుడు, రాష్ట్ర కార్యదర్శులు గాలి చలపతి నాయుడు, రెడ్డివారి గురవారెడ్డి, వూకా విజయ్ కుమార్, రుద్రకోటి సదాశివామ్, క్లస్టర్ ఇంచార్జీలు చెంచయ్యానాయుడు, మునిరాజా నాయుడు, పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, కంఠా రమేష్, షాకీరాలీ, సుబ్బయ్య, ప్రకాష్ నాయుడు, మిన్నల్ రవి, కాసరం రమేష్, రామకృష్ణ, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నూతన బోరింగ్ వేయించిన బైరెడ్డి మల్లికార్జున్ రెడ్డి



నందికొట్కూరు ఆగస్టు 28 (మనం న్యూస్) :గ్రామ ప్రజల కోసం ప్రతి చిన్న విషయాన్ని గమనిస్తూ సాధకబాదులను గుర్తించి నేను ఉన్నాను అనే సైతంతో కొత్త. పాత ముచ్చుమర్రి గ్రామ ప్రజలకు చేతనైన సహాయాన్ని అందిస్తూ వారి బాధలను గుర్తించి మేము మీకు అండగా ఉన్నామని యువ నాయకుడు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి తండ్రి డాక్టర్ బైరెడ్డి మల్లికార్జున్ రెడ్డి గ్రామ ప్రజల కోసం పాత ముచ్చుమర్రి స్మశాన వాటిలో గ్రామ ప్రజల స్మశాన వాటిక అవసరాల కోసం డాక్టర్ బైరెడ్డి మల్లికార్జున్ రెడ్డి నూతనంగా బోరింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని పాత ముచ్చుమరి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



నంద్యాల ప్రతినిధి, ఆగస్ట్ 28. మనం న్యూస్: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారము స్పందన అర్జీదారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నరు. అందులో భాగంగా రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని జడ్పీ సీఈవో సుబ్బా రెడ్డి, ఎం వెంకటసుబ్బయ్య డిస్టిక్ కోపరేటివ్ ఆఫీసర్, డాక్టర్ జఫరుల్లా డిసిహెచ్ఎస్ నంద్యాల, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ జిల్లా అధికారి శ్రీధర్ రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై 200 మంది స్పందన అర్జీదారులకు అన్నం పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల ఎస్‌బిసిసి డిస్టిక్ కోఆర్డినేటర్ విజయకుమార్, రెడ్‌క్రాస్ డిఎఫ్ఓ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం విజయ ఢంకా మోగించడం ఖాయం

- టిడిపి మండల అధ్యక్షుడు బి.నాగేంద్ర



హోళగుంద, ఆగస్ట్ 28, మనం న్యూస్: ఎన్నికలు ఎప్పుడు జరిగినా తెలుగుదేశం పార్టీ విజయ డంకా మోగించి, ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని హొగుంద మండల ఐటీడీపీ మండల అధ్యక్షుడు బి. నాగేంద్ర ధీమా వ్యక్తం చేశారు. సోమవారం నాడు జిల్లా కేంద్రం కర్నూలులో ఐటిడిపి జిల్లా స్థాయి విస్తత సమావేశం ఏర్పాటు చేశారు. ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు ఈ సమావేశానికి హాజరవ్వడం జరిగిందని ఆయన తెలిపారు.సమావేశానికి ముఖ్య అతిథిగా కర్నూల్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బి.టీ. నాయుడు, ఐటీడీపి పార్లమెంట్ అధ్యక్షులు గట్టు తిలక్ హాజరయ్యారని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం కోసం ప్రణాళికలు చేసి, పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కషి చేయాలని తెలిపారన్నారు.ఈ కార్యక్రమంలో ఐటీడీపి హొగుంద మండల అధ్యక్షుడు బి.నాగేంద్ర,తాలూకా కార్యదర్శి అనుమంతు, ఆలూరు రాజు, యువనాయకుడు మల్లయ్య పాల్గొన్నారు.

## ఎస్ఎజివై కింద ఐదు గ్రామాల్లో రూ.2 కోట్లతో మౌలిక వసతుల అభివృద్ధి

- కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్




కర్నూలు, ఆగస్ట్ 28 మనం న్యూస్ :జిల్లాలో సంసద్ ఆదర్శ గ్రామీణ యోజన ఎస్ఎజివై కింద ఎంపిక చేసిన ఐదు గ్రామాల్లో రూ.2 కోట్ల ఎంపీ ల్యాడ్స్ నిధులతో మౌలిక వసతుల అభివద్ధికి చర్యలు తీసుకోవాలని కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సంసద్ ఆదర్శ గ్రామ యోజన (ఎస్ఎజివై) క్రింద జరుగుతున్న అభివద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ డా.జి. సృజనతో కలిసి సంబంధిత అధికారులతో కర్నూలు పార్లమెంట్ సభ్యులు అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివద్ధే ధ్యేయంగా సంసద్ ఆదర్శ గ్రామీణ యోజన అమలవుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం కింద ఎమ్మిగనూరు మండలంలోని దైవందిన్నె గ్రామం, తుగ్గలి మండలంలోని రాతన గ్రామం, ఆస్పరి మండలంలోని యాటకల్లు గ్రామం, పెద్దకడబూరు మండలంలోని దొడ్డి మేకల గ్రామం, కర్నూలు మండలంలోని నిడ్జూరు గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ గ్రామాల్లో ఇప్పటివరకు 141 అభివద్ధి పనులు మంజూరు కాగా, ఇందులో 111 పనులు పూర్తి కాగా, 15 పనులు పురోగతిలో ఉన్నాయని, 15 పనులు ఇంకా చేయాల్సి ఉందని ఎంపీ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలన్నీ ఈ 5 గ్రామాల్లో అమలు చేస్తూ, ఆ గ్రామాలలో మౌలిక వసతుల కల్పనతో పాటు సామాజిక అభివద్ధి తో ఆదర్శంగా తీర్చిదిద్దితే, మిగిలిన గ్రామాలు కూడా వాటిని స్ఫూర్తిగా తీసుకొని అభివద్ధి చెందుతాయని ఎంపీ అధికారులకు సూచించారు. సమీక్షలో భాగంగా ఎంపీ మాట్లాడుతూ ఈ గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం ఎంపీ ల్యాడ్స్ కింద రూ. 2 కోట్లు కేటాయిస్తానని, ఆ నిధులతో ఐదు గ్రామాలలో కావలసిన స్ట్రీట్ లైట్స్, స్మశాన వాటికలు, రోడ్లు తదితర మౌలిక వసతుల ఏర్పాటు చేసేందుకు తగిన ప్రణాళికను సిద్ధం చేయాలని ఎంపీ అధికారులను ఆదేశించారు. అలాగే జిల్లాలో కనీసం వంద జన ఓషధి స్టోర్ లు ఏర్పాటు చేసేందుకు గట్టి చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్వో రామ గిడ్డయ్య ను ఆదేశించారు. తద్వారా గ్రామీణ నిరుపేదలకు మందుల ఖర్చు తగ్గుతుందని ఎంపీ సూచించారు. అందుకు సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను కూడా కర్నూలులో ఏర్పా టు చేసేందుకు చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్వోను ఆదేశించారు. కర్నూలు మండలం నిడ్జూరు గ్రామంలో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని. ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ ని ఆదేశించారు. కర్నూలు నగరానికి దాదాపు 25 కి.మీ దూరంలో పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం తన స్వంత నిధులు రూ. కోటి ఖర్చు చేస్తానని, ఇందులో రోడ్లు తదితర మౌలిక వసతులకు ప్రభుత్వ సహకారం అందించే అవకాశం ఉంటుందేమో పరిశీలించాలని ఈ సందర్భంగా ఎంపీ కోరారు. నేషనల్ బ్యాంబూ మిషన్ కింద చౌడు భూముల్లో వెదురు సాగుకు కేంద్ర ప్రభుత్వం హెక్టార్‌కు 50 శాతం సబ్సిడీ ఇస్తోందని, రైతులకు ఎకరాకు లక్ష రూపాయల దాకా ఆదాయం కూడా వస్తుందన్నారు. ఈ అంశంపై రైతులకు అవగాహనా సదస్సులు నిర్వహించి వెదురు సాగును ప్రోత్సహించాలని ఎంపీ సూచించారు. ఆ దిశగా నెల లోపు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని జిల్లా హార్టికల్చర్ అధికారి రామాంజనేయులును ఆదేశించారు. నగరం సమీపంలోని ఆల్కలీస్ ఫ్యాక్టరీ ద్వారా వెలువడుతున్న కాలుష్యం వల్ల ఫ్యాక్టరీ పరిసరాల్లో ఉన్న పది గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఎంపీ పేర్కొన్నారు. ఈ గ్రామాల్లో గ్రామానికి 10 శాంపిల్స్ చొప్పున తీసి, ఎంత మేరకు కాలుష్యం అవుతుందో పరీక్షించి వివరాలను తనకు అందజేయాలని ఎంపీ గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ అధికారులను ఆదేశించారు. ఈ అంశాన్ని పార్లమెంట్‌లో కూడా లేవనెత్తుతానని ఎంపీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. జిల్లాలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల వివరాలను తనకు అందచేయాలని డీఈవో రంగారెడ్డిని ఆదేశించారు. ఈ అంశంపై ముఖ్యమంత్రితో చర్చిస్తానని ఎంపీ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డా.జి. సృజన మాట్లాడుతూ సన్సద్ ఆదర్శ గ్రామ యోజన ఎంపిక అయిన గ్రామాల్లో సమాజ పురోగతితో పాటు రోడ్లు, విద్య, వైద్యం తదితర అంశాలకు సంబంధించిన మౌలిక వసతులతో సర్వతోముఖాభివద్ధి సాధించే విధంగా చార్జ్ ఆఫీసర్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ గ్రామాల్లో ఇప్పటికే చేపట్టిన అభివద్ధి పనులను డాక్యుమెంటేషన్ చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్ని పథకాలను సమర్థవంతంగా అమలు చేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడం ద్వారా ఇతర గ్రామాలు కూడా స్ఫూర్తి పొందుతాయన్నారు. వివిధ శాఖల సమన్వయంతో 4,5 నెలల లోపు అన్ని పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నారు. వ్యక్తిగతంగా, సామాజికంగా పూర్తిస్థాయిలో ఈ గ్రామాలు అభివద్ధి చెందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. చార్జ్ ఆఫీసర్లు క్రమం తప్పకుండా ఈ గ్రామాలను సందర్శించి, సమావేశాలు నిర్వహించి, చిత్తశుద్ధితో గ్రామాల అభివద్ధికి కషి చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, జిల్లా అధికారులు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వం అక్రమాలపై డేగకళ్లతో వెంటాడండి

- ఐ.టిడిపి సభ్యులకు టిడిపి జిల్లా అధ్యక్షులు బి.టి.నాయుడు పిలుపు



కర్నూలు, ఆగస్టు 28. మనం న్యూస్ : రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి సాగిస్తున్న అవినీతి, అక్రమ, ప్రజావ్యతిరేక విధానాలపై 'ఐ'టిడిపి సభ్యులు వెంటాడి బయటపెట్టి ప్రజలకు వివరించాలనీ కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు బి.టి. నాయుడు ఐ.టి.డి.పి. సభ్యులకు పిలుపునిచ్చారు. సోమవారం కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఐ. టిడిపి అధ్యక్షులు గట్టు తిలక్ అధ్యక్షతన జరిగిన ఐ. టిడిపి విస్తతస్థాయి సమావేశమునకు రాష్ట్ర పార్టీ ప్రధానకార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు ఐ. టిడిపి ట్రైనర్ వరుణ్ కుమార్ అతిదులుగా హాజరైన సందర్భంగా ఐ. టిడిపి సభ్యులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోజు పార్టీ యంత్రాంగము మొత్తం కూడా ఐ. టీడీపిపైన ఆధారపడిందనీ, పార్టీ అదినేత ,, నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజలలోకి తీసుకొని వెళ్లడంలోను, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్రెడ్డి, వారి పార్టీ నాయకులు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజెప్పడంలో కీలక భూమిక పోషిస్తున్నది ఒక్క బి.టి.డి.పి నేననీ గుర్తుచేశారు. జగన్మోహన్రెడ్డి మన నాయకులను అర్ధమైన కేసులలో ఇరికించి ఇబ్బందులకు గురిచేయాలనీ చూస్తున్నారనీ, అయితే మన పార్టీ కార్యకర్తలు వారికి అండగా నిలిచి ఎప్పటికప్పుడు వెన్నుదన్నుగా నిలుస్తున్నారనీ, అలాగే ఐ. టిడిపి వారు కూడా ఏమాత్రం వెనుకాడకుండా వై.సి.పి. వారికి దీటుగా సమాదనం ఇవ్వగలుగుతున్నారని తెలిపారు. ఇదే స్ఫూర్తితో రానున్న 6నెలలు పార్టీకి పనిచేసి జిల్లాలోని 7 అసెంబ్లీ స్థానాలతోపాటు 1 యం.పి. స్థానాన్ని గెలిపించేందుకు మీకున్న ఆయుధమైన సోషల్ మీడియాను ఉపయోగించుకొని ప్రజలను చైతన్యపరిచి, తెలుగుదేశం పార్టీ వైపు ఆకర్షితులను చేసుకొని పార్టీ విజయానికి బాటలు వేసి జిల్లాలో తెలుగుదేశంను గెలిపించి చంద్రబాబు గారికి కానుకగా ఇవ్వాలనీ పిలుపునిచ్చారు. జిల్లాలో ఏ కార్యక్రమాన్ని అదినేత చేపట్టినా ఆ కార్యక్రమాలు విజయవంతం కావడమేకాక, రాష్ట్రం మొత్తంలో కూడా విజయవంతమయ్యాయనీ అందువల్ల మన జిల్లావైపు ప్రత్యేక దష్టితో అదినేత ఉన్నారనీ వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా ఇప్పటి నుండే పార్టీ గెలుపుకు కషిచేయాలనీ కోరారు.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అనుసరించే వ్యతిరేక విధానాలపై డేగ కన్ను వేయాలని వారిని ఇంటికి పంపే వరకు ప్రతి ఐ. టిడిపి సభ్యుడు కూడా ఇప్పటి నుండే పనిచేయాలనీ అలాగే మన పార్టీవైపు ఒక కన్ను ఉంచి ఎప్పటికప్పుడు కార్యకర్తలను చైతన్యం పరిచి జగన్మోహన్ రెడ్డి కుటిల రాజకీయాలపై అప్రమత్తంగా ఉండేలా చూడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అత్యంత మెజార్టీతో వై.సి.పి.ని గెలిపిస్తే అత్యంత దరిద్రుడుగా జగన్ మారిపోయారనీ, 151 యం.యల్.ఎలు, 22 మంది యంపిలు, 9 మంది రాజ్యసభ సభ్యులు, 50 మంది యం.యల్.సి.ల భలముంది తన కేసుల కోసం రాష్ట్ర భవిష్యత్తనే కేంద్రప్రభుత్వానికి ఫణంగా పెట్టారనీ, పోలవరం, ప్రత్యేకెదా, ప్రత్యేకప్యాకేజీ, వంటి వాటిపై పోరాటం చేయలేకపోయారనీ, ఇంత పనికిమాలిన జగన్ లాంటి దద్దమ్మ మరొకరు ఉండరనీ గుర్తుచేశారు. జగన్ అనుసరించిన వ్యతిరేక విధానాల కారణంగానే రాష్ట్రంలో జరిగిన మూడు యం.యల్.సి. పట్టభద్రుల ఎన్నికల్లో జగన్కు మూడు గుద్దులు గుద్ది తెలుగుదేశం అభ్యర్థులను గెలిపించడమే కాక యం.యల్.ఎ.ల స్థానానికి జరిగిన ఎన్నికల్లో యం.యల్.సి.గా మన పార్టీ నిలబెట్టిన అనురాధగారిని గెలిపించారంటే జగన్మోహన్రెడ్డిపై ఎంత వ్యతిరేకత ఉందో ప్రత్యేకంగా చెప్పనవసరంలేదని అన్నారు. నారా లోకేష్ యువతకు జరుగుతున్న అన్యాయాన్ని గురించి తెలుసుకునేందుకే యువగళం పేరుతో పాదయాత్ర చేస్తుంటే వై.సి.పి. వారు ఎన్నో ఆటంకాలు సష్టించారనీ వాటిని అధిగమించి ముందుకు వెల్తున్నారంటే ఈ రోజు యువత, సోషల్మీడియా పాత్ర ఎంతగానో ఉందని చెప్పవచ్చు. అందుకే చంద్రబాబు గారిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు కంకణబద్ధులై పనిచేయాలనీ పిలుపునిచ్చారు. ఐ.టిడిపి సభ్యులు ప్రతి రోజు దినపత్రికలలో ప్రభుత్వంపై వచ్చే అర్టికలు వైరల్చేస్తే ప్రజలు వాటిని పేపర్ కంటే ముందుగానే చూడగలుగుతారనీ, అలాగే మధ్యస్థంగా ఉన్న ఒటర్లను తెలుగుదేశంపార్టీ వైపు ఆకర్షితులను చేసుకునేందుకు సోషల్మీడియాను ప్లాట్ఫాంగా వాడుకోవాలనీ సూచించారు. స్థానిక వై.కా.పా. నాయకులను టార్గెట్చేసుకొని ముందుకు వెలితే మనం ప్రజలకు మరింత చేరువవుతామన్నారు. ఈ రోజు జరిగిన సమావేశంలో ఐ. టిడిపి సభ్యులు అఖిల్ (కర్నూలు) క్రిష్ణ, రవికుమార్ (కోడుమూరు) రాఘవేంద్ర, రామాంజనేయులు (అలూరు) నాగరాజు (పత్తికొండ) సాలమన్ రాజు (మంత్రాలయం) మరియు వివిధ నియోజకవర్గముల నుండి 200 మంది వరకు ఐ. టి.డి.పి. సభ్యులు హాజరు కావడం జరిగినది.

## డిగ్రీ ఆరవ సెమిస్టర్ ఫలితాల్లో ఐఆర్ఎం విజయ భేరి




కుప్పం, ఆగస్టు 28, మనం న్యూస్: ఎస్వీయూనివర్సిటీ ఆరవ సెమిస్టర్ ఫలితాలలో ఐఆర్ఎం డిగ్రీ కాలేజీ విద్యార్థులు విజయఢంకా మ్రోగించి రికార్డు సృష్టించారు బికాం సిఏ విభాగం నందు శ్వేత, బిబిఏ విభాగం నందు శాన్వీక అత్యధిక మార్కులతో కుప్పం పట్టణం మొదటి ర్యాంక్ సాధించి నట్లు కళాశాల చైర్మన్ దయానిధి తెలిపారు కళాశాల అత్యధిక మార్కులుసాధించిన ఐఆర్ఎం కాలేజీ ఆణిముత్యాలు సుల్తానా, నిత్యా శ్రీ. అనిత, సత్యవతి, రిశిక, ప్రియాంక, పూజిత,లను చైర్మన్ దయానిధి విద్యార్థులందరిని పుష్ప గుచ్ఛంతో అభినందించారు ఇంతటి ఘన విజయానికి అహర్నిశలు కృషి చేసిన అధ్యాపక బృందాన్ని చైర్మన్ దయానిధి మరియు ప్రిన్సిపాల్ లక్ష్మి దేవి అభినందించారు

## ఘనంగా మార్కెట్ కమిటీ చైర్మన్ జన్మదిన వేడుకలు



శ్రీకాళహస్తి, ఆగస్టు 28, మనం న్యూస్: శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ జ్ఞానమ్మ వారి మధు రెడ్డి జన్మదిన వేడుకలను వన్ని రెడ్డి జాగృతి సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్లెంభాకం ముని కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పెళ్లి మండపం వద్ద ఘనంగా నిర్వహించారు ముందుగా కేక్ కట్‌చేసి గజమాలవేసి దుస్సాలతో సత్కరించి మధు రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం సుమారు 500 మంది పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా చైర్మన్ మధు రెడ్డి మాట్లాడుతూ నా జన్మదిన సందర్భంగా పేద ప్రజలకు అన్నప్రసాదాలు అందించిన వన్నె రెడ్డి జాగృతి సంక్షేమ సంఘం అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వన్నె కులక్షత్రియా నాయకులు కృష్ణారెడ్డి మప్పేటి సుబ్రహ్మణ్యం రెడ్డి జగదీష్ రెడ్డి హరినాథ్ రెడ్డి గజేంద్ర రెడ్డి చంద్ర రెడ్డి జగదీశ్ రెడ్డి దామోదర్ రెడ్డి శివకుమార్ రెడ్డి బాలాజీ సీఎం కుమార్ రెడ్డి వారి గురవారెడ్డి ఢిల్లీ బాబు శివ జివికే రెడ్డి భారీ స్థాయిలో వన్నే రెడ్డి జాగృతి సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు

## శివుని సేవలో కలెక్టర్ వెంకటరమణా రెడ్డి



శ్రీకాళహస్తి, ఆగస్టు 28, మనం న్యూస్: తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డి కుటుంబ సభ్యులతో కలసి శ్రీకాళహస్తీశ్వరుని సేవలో పాల్గొన్నారు.వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ముందుగా వారు ప్రత్యేక రాహుకేతు సర్ప దోష నివారణ పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికి తీర్థప్రసాదాలను అందజేశారు.

## మహిళా సంఘాలకు ఎల్లప్పుడూ అండగా సప్తగిరి గ్రామీణ బ్యాంక్

- త్వరలో వినియోగదారులకు యూపీఐ సేవలు
- మదనపల్లి రీజినల్ మేనేజర్ జి ఎం వి ప్రసాద్




శాంతిపురం, ఆగస్టు 28, మనం న్యూస్: సకాలంలో రుణాలు చెల్లించే స్వయం సహాయక సంఘాలకు మళ్లీ రుణాలు అందించేందుకు సప్తగిరి గ్రామీణ బ్యాంక్ అండగా ఉంటుందని మదనపల్లి రీజినల్ మేనేజర్ జిఎంవి ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం ఆయన శాంతిపురం సప్తగిరి గ్రామీణ బ్యాంక్ వద్ద నిర్వహించిన ఎస్‌హెచ్‌జి రుణ వితరణ క్యాంపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘం మహిళలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా రుణాలు పొంది రుణ గ్రహీతలుగా మారడం కంటే సకాలంలో రుణాలు చెల్లించి తద్వారా జీవితాల్లో వెలుగులు నింపుకునేందుకు కృషి చేయాలని స్వయం సహాయక మహిళా సంఘాలకు ఆయన సూచించారు. అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకుల కన్నా వినియోగదారులు డిపాజిట్ చేసే డబ్బులకు అత్యధిక వడ్డీ అందిస్తున్న ఏకైక బ్యాంకు సప్తగిరి గ్రామీణ బ్యాంక్ స్పష్టం చేశారు. అతి త్వరలో సప్తగిరి గ్రామీణ బ్యాంకు నుంచి యూపీఐ ద్వారా ప్రజలు డిజిటల్ లావాదేవీ సేవలు పొందనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గూగుల్ పే ఫోన్ పే లాంటి సేవలు కూడా సప్తగిరి గ్రామీణ బ్యాంకు ద్వారా అందించనున్నట్లు తెలిపారు. శాంతిపురం సప్తగిరి గ్రామీణ బ్యాంక్ శాఖ మేనేజర్ వై. సింహాచలం మాట్లాడుతూ సప్తగిరి గ్రామీణ బ్యాంకు ద్వారా కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలైన జెబివై,ఏపివై, పిఎంఎస్ బివై,పిఎంజెజెబి వై, లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శాంతిపురం మండల పరిధిలో ఈ నెల ఆగస్టు ఒకటో తేదీ నుండి నెలాఖరు వరకు సుమారు 30 కోట్ల రూపాయలకు పైగా రుణాలను మహిళా స్వయం సహాయక సంఘాలకు అందజేసినట్లు మేనేజర్ పేర్కొన్నారు. సకాలంలో రుణాలు చెల్లించే మహిళా సంఘాలకు తమ బ్యాంకు తొలి ప్రాధాన్యం ఇస్తుందని పేర్కొన్నారు. అనంతరం సప్తగిరి గ్రామీణ బ్యాంకు ద్వారా కారు రుణాలను పొందిన లబ్ధిదారులకు తాళాలను రీజనల్ మేనేజర్ జి.ఎం.వి ప్రసాద్ చేతుల మీదుగా అందించారు.ఈ కార్యక్రమంలో శాంతిపురం చుట్టుపక్కల గల సుమారు 10 సప్తగిరి గ్రామీణ బ్యాంక్ శాఖల మేనేజర్లు. సప్తగిరి గ్రామీణ బ్యాంక్ సిబ్బంది. బిజినెస్ కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

# అన్నగారికి వందనం



న్యూఢిల్లీ/అమరావతి, ఆగస్టు 28 (మనం న్యూస్): భారతీయ సినిమా చరిత్రలో నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) ఎంతో ప్రత్యేకమని.. రాజకీయాల్లోనూ ఆయన తన ప్రత్యేకతను చాటుకున్నారని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము అన్నారు. ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ముద్రించిన రూ.100 స్మారక నాణేన్ని రాష్ట్రపతి విడుదల చేశారు. రాష్ట్రపతి భవన్లోని సాంస్కృతిక కేంద్రంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ కృష్ణుడు, రాముడు వంటి పాత్రల్లో ఎన్టీఆర్ నటన అద్భుతమని కొనియాడారు. సామాజిక న్యాయం కోసం ఆయన ఎంతో కృషి చేశారన్నారు. ఎన్టీఆర్ విలక్షణ వ్యక్తిత్వాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని చెప్పారు.

కృష్ణా జిల్లా నిమ్మకూరులో 1923 మే 28న జన్మించిన ఎన్టీఆర్.. స్వయంకృషితో సినీ రాజకీయ రంగాల్లోకి వచ్చి.. తన ప్రత్యేక ముద్రను వేసుకున్నారు. ఇండస్ట్రీలో అత్యున్నత స్థానాన్ని చేరుకుని..ఆ తరువాత తెలుగువారి ఆత్మగౌరవం నినాదంతో తెలుగు దేశం పార్టీని స్థాపించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చారు. ఎన్టీఆర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం ఎన్టీఆర్ నాణేన్ని విడుదల చేసింది. రూ.100 నాణెం 44 మిమీ వ్యాసం కలిగి ఉంది. 50శాతం వెండి, 40శాతం రాగి,



5శాతం నికెల్, 5శాతం జింక్తో రూపొందించబడింది. దీన్ని ఏదైనా బ్యాంకులో లేదా రిజర్వ్ బ్యాంక్ కౌంటర్లో కొనుగోలు చేయవచ్చు. ఒక్కో నాణెం ధర రూ.4,160 ఉంటుంది. నాణెంతో పాటు, తెలుగు ప్రైడ్గా పేరొందిన ఎన్టీఆర్ చరిత్రాత్మక జీవిత ప్రయాణాన్ని వివరించే నాలుగు పేజీల పుస్తకాన్ని కూడా కొనుగోలుదారులకు అందించనున్నారు. నాణేనికి ఒకవైపు మూడు సింహాలు, అశోకచక్రం ఉండగా, మరో వైపు హిందీలో హిందీలో 'నందమూరి తారక రామారావు శతజయంతి' అని చెక్కబడిన ఎన్టీఆర్ చిత్రం ఉంది. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను సూచించేందుకు నాణెం 1923-2023 సంవత్సరాలతో గుర్తించబడింది.

ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, టీడీపీ అధినేత చంద్రబాబు, మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ తనయులు నందమూరి బాలకృష్ణ, మోహనకృష్ణ, రామకృష్ణ, కుమార్తెలు పురందేశ్వరి, భువనేశ్వరితో పాటు ఇతర కుటుంబసభ్యులు హాజరయ్యారు. వీరితో పాటు టీడీపీ ఎంపీలు కనకమేడల రవీంద్రకుమార్, కింజరాపు రామ్మోహన్నాయుడు, గల్లా జయదేవ్, కేశినేని నాని, వైకాపా ఎంపీ రఘురామకృష్ణరాజు, బీజేపీ ఎంపీ సీఎం రమేశ్, మాజీ ఎంపీలు సుజనా చౌదరి, కంభంపాటి రామ్మోహన్రావు తదితరులు పాల్గొన్నారు. ఎన్టీఆర్కు సినీ, రాజకీయ రంగాల్లో సన్నిహితంగా మెలిగిన మరికొంతమంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



### ఎన్టీఆర్కు భారతరత్న ఇవ్వాలి

ఎన్టీఆర్ స్మారక నాణేన్ని విడుదల చేసిన భారత రాష్ట్రపతికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఎన్టీఆర్ ప్రపంచ సంపద. తెలుగువారందరికీ ఈ కార్యక్రమం ఎంతో గర్వకారణం. భిన్నాభిప్రాయాలు, హద్దులు, రాజకీయ అనుబంధాలకు అతీతంగా ఎన్టీఆర్ తెలుగువారందరినీ ఏకం చేశారు దేశ రాజకీయాలకు దశ, దిశ నిర్దేశించిన వ్యక్తి ఎన్టీఆర్ అని.. ఆయనకు భారతరత్న ఇవ్వాలని కోరారు.

**- టీడీపీ అధినేత చంద్రబాబు**



### అన్ని తరాలకు ఆదర్శ హీరో..

మాట్లాడుతూ ఎన్టీఆర్ అంటే తెలియని వారు ఉండరని చెప్పారు. మహిళకు ఆస్తిలో హక్కు కల్పించింది ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. తిరుపతిలో మహిళా వర్సిటీ ఏర్పాటు చేశారన్నారు. ఎన్టీఆర్ ఒకతరం హీరో మాత్రమే కాదని.. అన్ని తరాలకు ఆదర్శ హీరో అని కొనియాడారు. సినీ, రాజకీయ రంగాల్లో ఆయన తనదైన ముద్ర వేశారన్నారు.

**- బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి**

### ఎన్టీఆర్ స్మారక నాణెం విడుదల

- మనవడిగా గర్విస్తున్నానన్న లోకేశ్



ఎన్టీఆర్ శత జయంతిని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం ఎన్టీఆర్ స్మారక నాణెం ఆవిష్కరించడం తెలుగుజాతికి దక్కిన గొప్ప గౌరవమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. తెలుగువాడిగా, తెలుగుదేశం పార్టీ వాడిగా, నందమూరి తారక రామారావు మనవడిగా గర్విస్తున్నానన్నారు. ఎన్టీఆర్ కథానాయకుడు, ప్రజాసేవకుడు, తెలుగుజాతిని ఒక్కతాటిపై నడిపించిన మహానాయకుడని కొనియాడారు. కోట్లాది హృదయాల్లో దేవుడై కొలువైన ఎన్టీఆరే తమ స్ఫూర్తి అని చెప్పుకొచ్చారు. శకపురుషుడు శతజయంతిని చరిత్రలో నిలిచిపోయేలా ఎన్టీఆర్ స్మారక నాణె విడుదల చేసిన గౌరవ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు, కేంద్ర ప్రభుత్వానికి లోకేశ్ ధన్యవాదాలు తెలియజేశారు. కాగా.. ఎన్టీఆర్ స్మారక నాణాన్ని రాష్ట్రపతి ముర్ము సోమవారం విడుదల చేశారు.

### తొలిసారి వ్యక్తి చిత్రంతో నాణెం ముద్రణ: మింట్ చీఫ్ మేనేజర్ వీఎన్ఆర్ నాయుడు

'ఎన్టీఆర్ స్మారక నాణెం హైదరాబాద్లోనే తయారైంది. హైదరాబాద్ మింట్లో తొలిసారి వ్యక్తి చిత్రంతో నాణెం ముద్రించాం. ఇది మార్కెట్లో చలామణి కోసం కాదు. తొలి విడతలో 12 వేల స్మారక నాణేలు ముద్రించాం. రూ.3,500 నుంచి రూ.4,850 వరకు నాణేల ధర ఉంటుంది. ఆన్లైన్, హైదారాబాద్లో 3 చోట్ల నాణేలను విక్రయిస్తున్నాం. డిమాండ్కి తగినంతగా నాణేల సరఫరా లేదు' అని మేనేజర్ తెలిపారు.

### నడ్డాతో చంద్రబాబు మాటామంతీ

రాష్ట్రపతి భవన్లో ఎన్టీఆర్ స్మారక నాణెళిన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విడుదల చేసిన సందర్భంగా ఆసక్తికరమైన సన్నివేశం చోటుచేసుకుంది. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో టీడీపీ అధినేత చంద్రబాబు మాటా మంతీ ఆసక్తికరంగా మారింది. దేశ రాజకీయాలతో పాటు, ఏపీ రాజకీయాలపై ఇద్దరు నేతల మధ్య చర్చ జరిగిందన్న అనుకుంటున్నారు. ఏపీలో జగన్ పాలన వైఫల్యాలను జేపీ నడ్డాకు చంద్రబాబు వివరించినట్లు సమాచారం. ఓటర్ల



తొలగింపు అక్రమాలనూ నడ్డా దృష్టికి చంద్రబాబు తీసుకొచ్చారు.

# రోవర్ ముందు భారీ గొయ్యి..



బెంగళూరు/శ్రీహరికోట, ఆగస్టు 28 (మనం న్యూస్): జాబిల్లి దక్షిణ ధ్రువం సమీపంలో అడుగుపెట్టిన చంద్రయాన్-3 ప్రజ్ఞాన్ రోవర్ తన పరిశోధనల్లో నిమగ్నమైంది. ఈ క్రమంలోనే అది ప్రయాణిస్తున్న మార్గంలో లోతైన గొయ్యి కన్పించింది. దీంతో వెంటనే అప్రమత్తమైన ఇస్రో శాస్త్రవేత్తలు.. రోవర్ రూట్ను మార్చారు. ఈ విషయాన్ని వెల్లడిస్తూ ఇస్రో సోమవారం ఎక్స్ (ట్విటర్)లో అప్డేట్ ఇచ్చింది. ఆగస్టు 27న రోవర్ ఉన్న ప్రాంతానికి మూడు మీటర్ల దూరంలో గొయ్యి కన్పించింది. నాలుగు మీటర్ల వ్యాసంతో భారీ గొయ్యి ఉంది. దీంతో తన మార్గాన్ని మార్చుకోవాలని రోవర్కు కమాండ్ ఇచ్చాం. ప్రస్తుతం రోవర్ తన కొత్త మార్గంలో సురక్షితంగా ప్రయాణిస్తోంది అని ఇస్రో రాసుకొచ్చింది. ఆ గొయ్యి ఫొటోను కూడా షేర్ చేసింది. రోవర్లోని నావిగేషన్ కెమెరా ద్వారా ఈ గొయ్యిని గుర్తించినట్లు ఇస్రో వెల్లడించింది. ఈ సందర్భంగా కొత్త మార్గంలో రోవర్ ప్రయాణించిన గుర్తులను కూడా పంచుకుంది.

**చందమామ ఉపరితలంపై ఉష్ణోగ్రత ఎంతంటే..**

ఈ మిషన్కు సంబంధించిన మొదటి శాస్త్రీయ పరిశోధన వివరాలను ఇస్రో ఆదివారం ప్రకటించిన విషయం తెలిసిందే. విక్రమ్ ల్యాండర్లోని 'చంద్రాస్ సర్ఫేస్ థర్మో ఫిజికల్ ఎక్స్పరిమెంట్' (చాస్టే) పరికరం.. చందమామ ఉపరితలంపైన, కాస్త లోతులో సేకరించిన ఉష్ణోగ్రతల గణాంకాలను గ్రాఫ్ రూపంలో వెల్లడించింది. తాజాగా చంద్రుని ఉపరితలంపై 50.5 డిగ్రీల సెల్సియస్ డిగ్రీల ఉష్ణోగ్రతలుంటే, 80 మి.మీల లోతులో మైనస్ 10 డిగ్రీల సెల్సియస్గా ఉన్నట్లు చాస్టే గుర్తించినట్లు ఇస్రో తెలిపింది.

**సూర్యుడిపై పరిశోధనలు..**

సూర్యుడిపై పరిశోధనల కోసం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో కీలక మిషన్కు సిద్ధమైంది. ఇందుకోసం రూపొందించిన 'ఆదిత్య ఎల్-1'ను సెప్టెంబర్ 2న ఉదయం 11.50 గంటలకు శ్రీహరి కోట నుంచి ప్రయోగించనున్నట్లు తెలిపింది. దీనిని పీఎస్ఎల్వీ-సి57 రాకెట్ నింగిలోకి మోసుకెళ్లనుంది. సూర్యుడిని అధ్యయనం చేసేందుకు ఇస్రో చేపడుతున్న తొలి మిషన్ ఇదే కావడం విశేషం. కరోనాగ్రఫీ పరికరం సాయంతో సౌర వాతావరణాన్ని లోతుగా పరిశోధించడమే ఈ ప్రాజెక్టు ఉద్దేశం. యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ, ఆస్ట్రేలియా, ఇతర దేశాల అంతరిక్ష సంస్థల సాయంతో సూర్యుడిపై అధ్యయనాలను ఇస్రో చేపడుతోంది. ప్రయోగాన్ని వీక్షించేందుకు సాధారణ పౌరులకు అవకాశం కల్పిస్తున్నట్లు ఇస్రో పేర్కొంది. ఇందుకోసం ఆగస్టు 29 (మంగళవారం) మధ్యాహ్నం 12 గంటల నుంచి ఇస్రో వెబ్సైట్లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపింది.



### భారత్కు రాలేను: పుతిన్..



మాస్కో, ఆగస్టు 28 : వచ్చే నెలలో దేశ రాజధాని ఢిల్లీలో జరగబోయే జీ-20 సమావేశాలకు భారత్ సిద్ధమవుతోంది. ఈ సమావేశాలకు ప్రపంచ దేశాల నుంచి నేతలు, ప్రముఖులు హాజరుకానున్నారు. మరోవైపు.. జీ-20 సమావేశాలకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ హాజరు కావడం లేదు. ఈ మేరకు పుతిన్.. భారత ప్రధాని నరేంద్ర మోదీకి చెప్పారు. పుతిన్ బదులుగా రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ హాజరు కానున్నట్టు తెలిపారు. వివరాల ప్రకారం.. భారత్లో జీ-20 సదస్సు నేపథ్యంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రధాని మోదీకి ఫోన్ చేసినట్లు పీఎంవో సోమవారం ఓ ప్రకటనలో పేర్కొంది. ఢిల్లీలో జరగనున్న జీ-20 సదస్సులో పాల్గొనేందుకు తాను భారత్కు రాలేనని పుతిన్.. మోదీకి తెలిపారు. సెప్టెంబరు 9, 10 తేదీల్లో జరిగే సదస్సులో రష్యా తరపున విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ పాల్గొంటారని పుతిన్ స్పష్టం చేశారు. రష్యా నిర్ణయంపై, భారత్ అధ్యక్షతన జరుగుతున్న జీ-20 సమ్మిట్ కార్యక్రమాలకు రష్యా మద్దతు ఇచ్చినందుకు వ్లాదిమిర్ పుతిన్కు ప్రధాని మోదీ ధన్యవాదాలు తెలిపారు. ఇదిలా ఉండగా.. ఇద్దరు నేతలు ద్వైపాక్షిక సహకారానికి సంబంధించిన అనేక అంశాలపై పురోగతిని సమీక్షించారు. గత వారం దక్షిణాఫ్రికాలో జరిగిన బ్రిక్స్ సదస్సులో పరస్పరం మాట్లాడిన నేతలు ద్వైపాక్షిక, ప్రాంతీయ, ప్రపంచ సమస్యల గురించి కూడా మాట్లాడారని ప్రధానమంత్రి కార్యాలయం వెల్లడించింది. ఇరువురు నేతలు టచ్లో ఉండేందుకు అంగీకరించారని ప్రధాని కార్యాలయం స్పష్టం చేసింది. మరోవైపు.. ఉక్రెయిన్లో దాడుల కారణంగా పుతిన్ అరెస్టుకు అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు వారెంట్ జారీ చేసిన నేపథ్యంలో ఆయన విదేశాలకు వెళ్తే అరెస్ట్ అయ్యే అవకాశం కూడా ఉంది. ఈ కారణంగానే పుతిన్ ఇతర దేశాల్లో సమావేశాలకు హాజరుకావడంలేదని తెలుస్తోంది.

### రోజ్గార్ మేళా ఓ ఈఎమ్ఐ లాంటిది

- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖరే

న్యూఢిల్లీ, ఆగస్టు 28 : రోజ్గార్ మేళా పథకం ద్వారా ప్రధాని మోదీ తన ప్రతిష్ఠను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ ఆరోపించింది. సోమవారం రోజ్గార్ మేళాలో 51 వేల మంది నిరుద్యోగులకు నియామక పత్రాలను పంపిణీ చేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. గత ప్రభుత్వాల హయంలో ఉపాధి అవకాశాలు లేవంటూ చేసిన వ్యాఖ్యలపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందించారు. ఈ పథకాన్ని ఈఎమ్ఐగా ఆయన అభివర్ణించారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలను కల్పిస్తానంటూ ప్రధాని వాగ్దానం చేశారు. కానీ, దఫదఫాలుగా వేల సంఖ్యలో మాత్రమే నియామక పత్రాలు ఇస్తున్నారు. ఈ పథకం ఈఎమ్ఐలా కొనసాగుతోంది. ఏటా వాయిదా పద్దతిలో ఉద్యోగాలను కల్పిస్తున్నారు. మోదీజీ మీకు యువత భవిష్యత్తు పట్ల ఆందోళన ఉంటే.. మీరిలా చేసుండేవారు కాదు. ఈ మేళాలో కేవలం నూతన నియమకాలు మాత్రమే కాకుండా.. పదోన్నతి పొందిన వారి పేర్లు కూడా ఉన్నాయి. ఆ విషయాన్ని మోదీ ప్రస్తావించలేదు. భాజపా మాటల గారడీని, మోసాన్ని యువత గుర్తించింది. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వారే మీకు సమాధానం చెబుతారు'' అని ఖర్గే ట్విటర్ వేదికగా విమర్శించారు. నియామక ప్రతాల పంపిణీ అంశంపై కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరామ్ రమేష్ స్పందిస్తూ.. నోట్ల రద్దు, జీఎస్టీ, లాక్డౌన్ వంటి అనాలోచిత నిర్ణయాలు స్థూల, మధ్య, సూక్ష్మ రంగాల పరిశ్రమల అభివృద్ధిని దెబ్బతీశాయన్నారు. ప్రధాని తన ప్రతిష్ఠను కాపాడుకునేందుకే ఈ రోజ్ గార్ మేళాతో ముందుకొచ్చారని విమర్శించారు. రెండు కోట్ల ఉద్యోగాలంటూ హామీ ఇచ్చి.. ఇప్పుడు వేల ఉద్యోగాలనే ఇస్తున్నారని ఆరోపించారు.

# అభివృద్ధి పథంలో ఆర్థిక వ్యవస్థ

- దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిపే రోజు దగ్గర్లోనే ఉంది
- ఆ మూడు రంగాల్లోనే అధిక ఉద్యోగావకాశాలు
- రోజ్గార్ మేళాలో 51 వేల మంది యువతకు కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ నియామక పత్రాలు
- 51 వేల మందిలో ఎక్కువ మంది భద్రతా దళాల్లో ఉద్యోగం పొందినవారే
- వారందరినీ 'అమృత్కాల్ రక్షకులు'గా పేర్కొన్న ప్రధాని మోదీ



న్యూఢిల్లీ, ఆగస్టు 28 : భారత ఆర్థిక వ్యవస్థ వేగవంతమైన వృద్ధి బాటలో పయనిస్తోందని, దాని వల్ల దేశంలోని యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని ప్రధాని మోదీ తెలిపారు. రాష్ట్రీయ రోజ్గార్ మేళాలో భాగంగా సోమవారం 51 వేల మంది యువతకు కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ నియామక పత్రాలు అందించింది. ఈ కార్యక్రమంలో వర్చువల్గా పాల్గొన్న ప్రధాని.. రాబోయే రోజుల్లో ఆటోమొబైల్, ఫార్మా, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని, వాటిలో ఎక్కువ మంది యువతకు ఉపాధి కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ దశాబ్దంలోనే దేశంలోని ప్రతి సామాన్యుడికి లబ్ధి చేకూరేలా.. ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తుందని అన్నారు. ఆహారం నుంచి ఫార్మా వరకు, అంతరిక్షం నుంచి స్టార్టప్ల వరకు ప్రతి రంగం అభివృద్ధి చెందాలి. అప్పుడే దేశ ఆర్థి వ్యవస్థ అభివృద్ధి చెందుతుంది. ప్రస్తుతం దేశీయ ఫార్మా రంగం విలువ రూ.4 లక్షల కోట్లగా ఉంది. 2030 నాటికి ఇది రూ.10 లక్షల కోట్లకు చేరుతుందని అంచనా. అలాగే, 2030 నాటికి దేశీయ పర్యాటక రంగం సైతం రూ.20 లక్షల కోట్ల విలువతో 13 నుంచి 14 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తుందని కేంద్రం అంచనా వేసింది. అంటే, రాబోయే పదేళ్లలో ఫార్మా, పర్యాటక రంగాల్లోనే ఎంతో మంది యువతకు ఉద్యోగావకాశాలు రాబోతున్నాయి. వీటితోపాటు ఆటోమొబైల్ రంగంలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి అని ప్రధాని మోదీ వెల్లడించారు. గత 9 ఏళ్లలో దేశంలోని వివిధ రంగాల్లో మార్పు కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రధాని మోదీ తెలిపారు. గతేడాది భారత్ నుంచి ఎగుమతులు గణనీయంగా పెరిగాయని, అంతర్జాతీయంగా భారత్లో తయారైన వస్తువులకు డిమాండ్ పెరుగుతుందనేందుకు ఇదే నిదర్శనమని అన్నారు. 'మొబైల్ తయారీలో ప్రపంచంలోనే భారత్ రెండో స్థానంలో ఉంది. ఇకపై ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్ల తయారీపై కూడా దేశీయ పరిశ్రమలు దృష్టి సారించాలి. భారత్లో తయారైన ల్యాప్టాప్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు మన దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిపే రోజు దగ్గర్లోనే ఉంది' అని ప్రధాని మోదీ తెలిపారు.

సోమవారం ఉద్యోగ నియామక పత్రాలు పొందిన 51 వేల మందిలో ఎక్కువ మంది భద్రతా దళాల్లో ఉద్యోగం పొందినవారే ఉన్నారు. వారందరినీ ప్రధాని 'అమృత్కాల్ రక్షకులు'గా పేర్కొన్నారు. వీరు దేశానికి సేవ చేయడమే కాకుండా, దేశాన్ని కాపాడతారని అన్నారు.

# సదా మీ సేవ... కే!

- అమాత్యుల నీడలో అధికార గణం
- స్పందన ఫిర్యాదులను నాయకులకు చేరవేత
- సమస్యలు చెప్పాలంటే జంకుతున్న ప్రజలు



వెల్దుర్తి, ఆగష్టు 28 (మనం న్యూస్): సదా. నేతలు మీ. సేవకె మేము అన్న చందంగా మారింది, వెల్దుర్తిలోని అధికారులతీరు. అమాత్యుల నీడలోనే వారి విధులు నిర్వహిస్తున్నారన్నది వాస్తవంగా మారింది. ఎవరైనా సమస్యను వారి చెవిని వేస్తే వారి పేరు, ఆధార్ కార్డు నెంబర్‌తో సహా నాయకులకు చేరవేయడంలో మండల స్థాయి అధికారులు పోటీపడుతున్నారు. అధికార నేతల మెప్పుకోసం ఆరాటపడుతున్నారు. నిత్యం మీసేవలో ఉన్నామని అతి ఉత్సాహాన్ని ప్రదర్శించడానికి సామాన్యులను పావులుగా వాడుకుంటున్నారు.దీంతోప్రజలు సమస్యలు చెప్పుకోవాలంటే బెదురుతున్నారు. వెల్దుర్తి మండలంలో నేతలకుకొమ్ము కాస్తున్న అధికారులతీరుపై 'మనం' అందిస్తున్న ప్రత్యేక కథనం. అమాత్యుల నీడలో అధికార గణం. తమ అధికార పార్టీ అధికారంలోకి రాగానే వారికి ఉన్న రాజకీయ పలుకుబడితో మండలానికి అధికారులుగా బదిలీ చేయించుకుంటున్నారు. ఇదే అదనంగా దోచుకోవడం మొదలుపెట్టారు. పని ఏదైనా పైకం కట్టాల్సిందే అన్నతరహాలో ముక్కుపిండి డబ్బులు వసూలు చేస్తున్నారు. వీరి తీరుపై నేతలకు ఫిర్యాదు చేస్తే తప్పదు డబ్బులు ఇచ్చి చేయించుకోవాల్సిందే అంటూవారుకూడా వత్తాసుపలకడంతో సామాన్య ప్రజలు విలవిలలాడుతున్నారు. అవినీతి అధికారులకు,నేతలు మద్దతు అధికారులకు ఉన్నంతకాలం ఎవరు ఏమి చేయలేరని తెలుసుకున్న ప్రజలు ముక్కున వేలు వేసుకొని చూసి చూడనట్లు వెళ్ళిపోతున్నారు.మరి అధికారులకు వస్తున్న అవినీతి సొమ్ములో నేతలకు వాటా ఉందేమోఅని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

### స్పందన ఫిర్యాదులను నాయకులకు చేరవేత...

సమస్య ఉందని ఎవరైనా అధికారులకు ఫిర్యాదు చేస్తే,సంబంధిత వ్యక్తుల వివరాలు వెంటనే నాయకులకుచేరవేయడం ఇక్కడ అధికారులకు ఆనవాయితీగా మారింది.ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకుంటూ ప్రజల కోసం పనిచేయాల్సిన వీరు నేతలకు తొత్తులుగా మారడంపై అందరూ చీదరించుకుంటున్నారు. సామాన్య ప్రజల ముందు మిస్టర్ పర్ఫెక్ట్‌గా ఫోజులు ఇచ్చే అధికారులు ఈ విధంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమో అని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. దీనికి కారణం అన్ని శాఖలలో అధికారులు ఉన్నారు. సమాజంపై ప్రముఖ పాత్ర వహించే విన్యూ, పోలీస్, అభివద్ధి శాఖలో పనిచేసే ముఖ్య అధికారులు ఈ విధంగా పాల్పడడంతో ప్రజల్లో ఆందోళననెలకొంది. ప్రముఖ శాఖలే ఇచ్చిన సమాచారాన్ని నేతలకు చేరవేస్తే ఇక సామాన్యుడు ఎవరి ముందు గొంతు విప్పాలోఅర్థం కాని పరిస్థితి నెలకొంది.సమస్యలు చెప్పాలంటే జంకుతున్న ప్రజలు. ఏదైనా సమస్య ఉందని సంబంధిత అధికారులకు చెప్పాలంటేప్రజలు జంకుతున్నారు. ఎందుకు ఈ మధ్యకాలంలో కొందరు అధికారులు చేసిన పనులే కారణం అయ్యాయి.కొద్ది రోజుల క్రితం వెల్దుర్తి సమీపంలోని గ్రామా పంచయితీ సాముహిక మరుగుదొడ్లు ఆక్రమణకు గురి అయ్యాయని స్పందనలో ఫిర్యాదు చేస్తే,స్థానిక నేతకు పంపించి, ఫిర్యాదుదారుని వివరాలను అందించారు. దీంతో ఆనేత తమదైన శైలిలో ఫిర్యాదుదారున్ని అధికారుల ఎదుటే బెదిరింపులకు గురిచేశారు. ఫిర్యాదారుని నీ అంతు చూస్తా అంటూ అంటూ బెదిరించినట్టు సమాచారం. ఇది ఒక ఉదాహరణ మాత్రమే. ఇలాంటివి అన్ని శాఖల అధికారులు చేస్తున్న పనే. ఎవరైనా ఇలాంటి ఫిర్యాదులు చేసిన వెంటనే స్థానిక నేతలకు చెప్పి వారిపై వత్తిళ్లు తీసుకురావడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు.ఇది వెల్దుర్తి మండలంలోని ఓ అధికారి తీరు. మరి ఇలాంటి అధికారులపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకుంటారు. అంటే అది ప్రశ్నార్థకమే. ప్రజలకు సేవ చేస్తామని ఉద్యోగంలోకి వచ్చిన అధికారులు వారి చేస్తున్నది ఏంటో వారి విజ్ఞతకే వదిలేయాలని ప్రజలు అనుకుంటున్నారు.

## ఆహా... క్యాంటీన్‌ను ప్రారంభించిన డోన్ మున్సిపల్ చైర్మన్



డోన్, ఆగస్టు 28, (మనం న్యూస్):పట్టణంలోని పాత బస్టాండ్ నందు పట్టణ ప్రాంతాల్లోని మహిళా ఎస్‌హెచ్ జి సభ్యులకు స్థిరమైన జీవనోపాధిని ప్రోత్సహించడంలో భాగంగా, ఏపీ ప్రభుత్వం వైయస్సార్ ఆసరా, వైయస్సార్ సున్నవడ్డి మరియు వైయస్సార్ చేయూత పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తోంది అలాగే స్వయం ఉపాధిని ప్రోత్సహిం చుటలో భాగంగా సూక్ష్మస్తాయి జీవనోపాధి యూనిట్లను సంఘ సభ్యులు స్థాపించడానికి అవసరమైన సాంకేతిక సహాయాన్ని ఎం ఈ పిఎం ఏఅందిస్తుంది.పట్టణాలలో అనేక మంది ఎస్ హెచ్ జి సభ్యులు ఆహార ఉత్పత్తుల రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు దీనిలో భాగంగా ఆహార ఉత్పత్తులు తయారు చేసే సంఘ సభ్యుల ద్వారా ఆసుపత్రిలోని రోగులకు మరియు వారి సహాయకులకి పరిశుభ్రమైన పౌష్టికాహారంను అందించడానికి, పట్టణాలలో టీ ఎల్‌ఎఫ్‌ఆధ్వర్యంలో ఆసుపత్రులు, బస్సు స్టాండులు, రైల్వే స్టేషన్ వంటి ప్రముఖ ప్రదేశాలలో ఆహా. క్యాంటీన్‌లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించబడింది. ఆహా కాంటీన్‌ల ద్వారా సరసమైన ధరలకు నాణ్యమైన ఆహార ప్యాకెట్లను అవసరమైన వారికి సరఫరా చేయబడును. సోమవారం రోజు పాతబస్టాండ్ నందు మున్సిపల్ చైర్మన్ సపశైల్ల రాజేష్ హాజరై ఆహా కాంటీన్ ను ప్రారంభించడమైనది.ఈ కార్యక్రమానికి వైస్ చైర్మన్లు హరికిషన్, జాకీర్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మెప్మా సీఈవో సుజాత,ఆర్పీలు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే మా నాయకుని లక్ష్యం : అశోక్



నంది కొట్కూర్, ఆగస్టు 29 (మనం న్యూస్) : ప్రజా సంక్షేమమే మా నాయకత్వ లక్షమని 14వ వార్డు కౌన్సిలర్ మానపాడు అశోక్ ఈ సందర్భంగా తెలియజేశారు. సోమవారం నాడు 14వ వార్డు పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు. కంప చెట్టు ఉన్నటువంటి పరిసరాల్లో జెసిపి ద్వారా శుభ్రం చేయడం జరిగిందని అశోక్ తెలిపారు. మా అధినాయకత్వం వైసిపి యువ నాయకుడు షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి. మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి. ఆశయ సాధన కోసం ప్రజా సంక్షేమం కోసం. ప్రజా శ్రేయస్సు కోసం. ప్రజలకు మేము అందుబాటులో ఉండి మా 14వ వార్డులో ఎలాంటి చిన్న సమస్య వచ్చినా కూడా నన్ను నమ్మి వైసీపీ 14 వ వార్డు కౌన్సిలర్గా ఎన్నుకున్నందుకు వార్డు సభ్యుల కోసం మా అధినాయకుడు సిద్ధార్థ రెడ్డి ఆదేశాల మేరకు నేను వారి కోసం కష్టమెరుగకుండా పని చేస్తానని అశోక్ ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

# మైనార్టీలకు ద్రోహం చేసిన జగన్



నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 28. మనం న్యూస్: వైసీపీ జిల్లా పార్టీ అధ్యక్షుల నియామకంలో ముస్లిం మైనార్టీలకు జగన్ ద్రోహం చేస్తున్నారని ,రాష్ట్రంలోని 26 జిల్లాలలో ఏ ఒక్క జిల్లాకు ముస్లిం మైనార్టీ వ్యక్తికి అధ్యక్ష పదవికి ఎంపిక చేయకపోవడం దుర్మార్గమైన చర్య అని,జిల్లా పార్టీ కార్యవర్గంలో ఉపాధ్యక్షులు ,ప్రధాన కార్యదర్శుల నియామకంలో సైతం మైనార్టీల జగన్ పక్కన పెట్టారని నేడు జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ ఖాన్ మాట్లాడుతూ జగన్ ఒంటెద్దు పోకడపై తీవ్రంగా విమర్శించారు.రాష్ట్రంలో 13% ముస్లిం మైనార్టీ జనాభాలో 90 శాతం మంది జగన్కు ఓట్లు వేసి గెలిపించారని,రాష్ట్ర జనాభాలో 1.2, శాతం జనాభా కూడా లేని సామాజిక వర్గాలకు జిల్లా అధ్యక్షుల నియామకంలోప్రాధాన్యతను కల్పించిన జగన్ ముస్లిం మైనారీటలకు ప్రాధాన్యత కల్పించకపోవడంలో అంతరార్థం ఏమిటినీ సైదా ప్రశ్నించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగన్ గెలిపించినందుకు రాష్ట్రంలోని ముస్లింలకు తగిన శాస్తి జరిగిందని ముస్లింలు అసహనం వ్యక్తం చేస్తున్నారని,''ఫ్యాన్ హమారా జగనన్న హమారా'' నినదించి ఓట్లు వేసి జగన్‌ను గెలిపించిన పాపానికి ఫలితం అనుభవిస్తున్నామని రాష్ట్రలోని ముస్లిం ప్రజనికం భావిస్తున్నారని ఆయన అన్నారు.ముస్లింలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అనగాదొక్కుతున్న జగన్ ప్రభుత్వం. బిజెపి పారీటకి, మోడీకి తొత్తుగా మారి ముస్లింల హక్కులను ఫణంగా పెడుతు న్నరని, ముస్లిం మైనార్టీలను అనగదొక్కెందుకు బిజెపి తీసుకొచ్చిన నల్ల చట్టాలకు నిసిగ్గుగా జగన్ మద్దతు తెలుపుతున్నారని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. రాష్ట్రంలో వేల కోట్ల రూపాయలు విలువ గల వక్ఫ్ బోర్డ్ ఆస్తులను కబ్జా చేస్తున్న, దోచుకుంటున్న వైసీపీ నాయకులు ,జగన్ 4. ఏండ్ల పాలనలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ కు ఒక పైసా కూడా విదల్చలేదని రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలారా ఇప్పటికైనా కళ్ళు తెరవండి! జగ న్ నమ్మకద్రోహాన్ని గ్రహించండి !కాంగ్రె స్ పార్టీకి మద్దతుగా నిలబడాలని కోరారు. దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మాత్రమే ముస్లిం మైనార్టీలకు, బడుగు బలహీన వర్గాలకు, దళితులకు రాజకీయంగా, ఆరిధకంగా ,సంక్షేమ పరంగ ఆదుకుందని గతంలో ఎన్నడూ లేని విధంగా గత ఎన్నికలలో ముస్లిం మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ 10 అసెంబ్లీ నియోజకవర్గస్థానాలు, 3 పార్ల మెంటు స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా నిలబెట్టిందని, కర్నూలు, కడప, గుంటూరు, గోదావరి జిల్లాలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా, అలాగే రాష్ట్ర పార్టీ కార్యవర్గంలో వర్కింగ్ ప్రెసిడెంట్గా రాష్ట్ర ఉపాధ్య క్షులుగా అధికార ప్రతినిధులుగా ముస్లిం మైనార్టీలకు అవకాశం కల్పించిం దనీ అన్నారు. అలాగే త్వరలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ గిడుగు రుద్ర రాజు సారధ్యంలో జరిగే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం, జిల్లా నగర అధ్యక్షులు నియామకంలో ముస్లిం మైనార్టీలకు పెద్దపీట వేయ డం జరుగుతుందని, 2024 ఎన్నికలలో అధిక సంఖ్యలో ముస్లిం మైనా ర్టీలకు ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా పోటీ చేసేందుకు కాం గ్రెస్ పార్టీ అవకాశం కల్పి స్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముస్లిం మైనార్టీలు విజ్ఞత తో ఆలోచించి మైనార్టీలకు, బడుగు, బలహీన, దళిత వర్గాలకు అండగా ఉండే కాంగ్రెస్ పార్టీలో చేరి మద్దతుగా నిలవాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కోరారు.

# ప్రజలకు త్రాగడానికి గుప్పెడు నీళ్లు ఇవ్వని ప్రభుత్వం

- ఉంటే ఎంత... లేకుంటే ఎంత ... తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్
- మేము అధికారంలో ఉండి ఉంటే ప్రజలకు నీళ్లు ఇచ్చే వాళ్ళం
- తుగ్లక్ పాలనలో నిధులు లేక విలవిల్లాడుతున్న ప్రజలు, రైతులు
- ప్రభుత్వానికి సెల్ఫీ చాలెంజ్ విసిరిన తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్



కౌతాళం, ఆగష్టు 28 (మనం న్యూస్) : కౌతాళం మండలంలోని 16 గ్రామాల్లోని 40 వేల మందికి మంచినీరు అందించాలన్న ఉద్దేశంతో తెదేపా హయాంలో హాల్వి వద్ద సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ గుర్తు చేశారు.అనంతరం రాష్ట్ర తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ మాట్లాడుతూ సుమారు రూ.10 కోట్లు వెచ్చించి 30 ఎకరాల విస్తీర్ణంలో ఎస్. ఎస్. ట్యాంక్ మంజూరు చేసి, పనులను ముగించి, డిప్యూటీ సీఎం, ఎంపీ, జిల్లా కలెక్టర్ మరియు అందరూ నాయకులను తీసుకువచ్చి ప్రారంభిస్తే, ఉన్న మోటార్లతో నడిపించుకుంటూ పోతే ఇప్పుడు ఆ మోటర్లు లేవు, పైప్ లైన్లు కూడా లేవని ఆవేదన చెందారు. ఈ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలు పైగా అయ్యింది, ఈ రోజుకి ఎస్. ఎస్. ట్యాంక్ నుండి ప్రజలకు త్రాగడానికి నీళ్లు వదలకుండా, కొత్త నిధులు తీసుకురాకుండా ట్యాంక్లు చుక్క నీరు లేకుండా, ఎండిచ్చిన ఘనత ఈ వైసీపీ ప్రభుత్వానికి మరియు ఈ నాయకులకే దక్కుతుందని అన్నారు. ముఖ్యంగా 60 హెచ్‌పీ సామర్థ్యమున్న మోటారు బిగిస్తే నీటి పంపింగ్‌కు అవకాశం ఉంటుందని తెలిపారు. ఇందుకు 6,7 లక్షలు ఖర్చు అవుతాయని ఇంజినీర్ల అంచనా వేసినప్పటికీ నిధులు మంజూరు చేయకపోవడంతో గత నాలుగేళ్ల ట్యాంకు లో ఉన్న నీళ్లు ఎండిపోవడం చూస్తుంటే చాలా బాధ వేస్తుందని అన్నారు. ప్రజలకు త్రాగడానికి నీళ్లు ఇవ్వలేని ప్రభుత్వం ఉంటే ఎంత, లేకుంటే ఎంత అని ప్రశ్నించారు. ప్రజల గురించి, పాలన గురించి ఈ సైకో ముఖ్యమంత్రికి, ఈ సైకో నాయకులకు తెలిసే ఇలా జరిగి ఉండేది కాదని తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ ఆవేదన చెందారు. ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారని, అతి త్వరలో ప్రజలే మీకు బుద్ధి చెబుతారని అన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు



హోళగుంద, ఆగస్ట్ 28, మనం న్యూస్: హోళగుంద మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు, ప్రతినిత్యం పత్రికా విలేకరి వెంకటేష్ యొక్క నూతన గహ ప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూలు జిల్లా వైయస్సార్సీపి పార్టీ జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు ఎల్లార్తి మల్లికార్జున, తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ వీరభద్ర గౌడ్,ఆలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత చిప్పగిరి లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గహప్రవేశం చేస్తున్న వెంకటేష్ దంపతులకు అభినందనలు తెలిపారు. ముందుగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు.అనంతరం నూతన గహప్రవేశ కార్యక్రమానికి హాజరై వెంకటేష్ దంపతులకు అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు.ఈ కార్యక్రమంలో ఎల్లార్తి లక్ష్మీకాంత్, తెలుగుదేశం మాజీ మండల కన్వీనర్ వీరన్న గౌడ్, సుధాకర్, చంద్ర, మహమ్మద్ కైఫ్,కాంగ్రెస్ పార్టీ చిప్పగిరి మండల అధ్యక్షులు డేగులపాడు మంజునాథ్, నవీన్, కరెంటు గోవిందు, మర్లమడికి రంగప్ప, హోళగుంద శేఖర్, ఎల్లార్థి మహేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజల నీటి దాహార్తిని తీర్చండి కలెక్టరు గారు..



ఆదోని, ఆగస్టు 28. మనం న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ నీటి సమస్యపై సబ్ కలెక్టర్ గారికి విజ్ఞాపన పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆదోని నియోజకవర్గ ఇంచార్జ్ బోయా నీలకంఠప్ప మాట్లాడుతూ చరిత్రగల ఆదోని మున్సిపాలిటీకి అధికారుల నిర్లక్ష్యాల వల్ల ఆదోని పట్టణ ప్రజలకు త్రాగు నీటికి ఇబ్బంది పాలు గురవుతున్నారన్నారు. పట్టణంలో 42 వార్డులకు త్రాగునీరు సరఫరా చేసేందుకు 2004లో బసాపురం గ్రామం వద్ద సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మించి ప్రజలకు నీటి ఎద్దడి నివారించగలిగారు. అయితే ప్రస్తుత ఆదోని మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం వల్ల కొన్ని సంవత్సరాల క్రితం సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు పగుళ్లు వచ్చి నీరు లీక్ అవ్వడం ద్వారా మంచినీటి వధా జరుగుతుందన్నారు. సమయస్ఫూర్తితో సకాలంలో మరమ్మతులు చేపట్టకపోవడం అధికారులు నిర్లక్ష్యం వహించడంతో నేడు పట్టణ ప్రజలకు వారానికి తాగునీరును అందిస్తున్నారని మండిపడ్డారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు చుట్టూ ఉన్న స్లాబ్లు పగులు వచ్చి ఊడి నీరు వధాగా పోతున్న చుట్టూ ఉన్న ప్రాంతాలు నీటిమయంతో పంట పొలాల్లోకి వెళ్లి రైతులకు ఇబ్బందికరంగా మారిం దన్నారు. అధికారుల నిర్లక్ష్యం వహించడంతో నీటి కష్టాలు ఇప్పట్లో తీరేలా కనపడలేదు లక్షల్లో ఖర్చు పెడుతూ నాణ్యమైన పనులు జరగక ప్రజాధనాన్ని వధా చేస్తున్నారని వాపోయారు. ఈ విషయంపై కలెక్టర్ గారు స్పందించి తగు అధికారులపై విచారణ జరిపించి యుద్ధ ప్రాధిపధికన చర్యలు చేపట్టి పట్టణ ప్రజలకు రెండు రోజులకు ఒకసారి తాగునీరు అందించేలా కషి చేయాలని ఆదోని పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రజల తరపున కోరుతుందన్నారు.ఈ సమావేశంలో ఆదోని పట్టణ కార్యనిర్వాహణ అధ్యక్షులు దిలీప్ దోక గారు రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మారుతి రావు కాంగ్రెస్ కార్యదర్శి సాయినాథ్, యువజన నాయకులు దేవిశెట్టి వీరేశ్, శ్రీనిత్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నాళ్లకెన్నాళ్లకు... భక్తులకు మహా వడ ప్రసాదం




మహానంది, ఆగస్టు 28, మనం న్యూస్: వడ ప్రసాదం కోసం దాదాపుగా ఇరభై ఏళ్లుగా ఎదురు చూస్తున్న భక్తుల కోరిక నేటికి తీరింది. దేశంలోనే పేరుగాంచిన మహారుచికరమైన లడ్డు, వడ ప్రసాదాలు తిరుపతి దేవస్థానంలో లభిస్తాయి.ఆ తరువాత రుచికరమైన లడ్డు, పులిహెూ, వడ ప్రసాదాలు రుచికరంగా మహానంది దేవస్థానం పేరుగాంచింది. అయితే కొన్ని కారణాల వల్ల ఇరభై ఏళ్లక్రితం మహా వడ ప్రసాదాన్ని నిలిపివేశారు.ప్రస్తుతం శ్రీశైలనియోజక వర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఆదేశాలతో ఈ ఓ చంద్ర శేఖర్ రెడ్డి, చైర్మన్ మహేశ్వర రెడ్డిలు మళ్ళీ భక్తులకు మహా వడ ప్రసాదాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. వడ కొనుగోలు చేసిన భక్తులు రుచి చూశాఖ అబ్బా ఎన్నో ఏళ్ళ తరువాత మళ్ళీ పాత రోజులు గుర్తుకు వచ్చాయని స్థానిక భక్తులు గుర్తుచేసుకున్నారు.

# తల్లుల ఖాతాల్లో రూ.25 కోట్లు జమ

- జిల్లా కలెక్టర్ డా.జి.సృజన





కర్నూలు, ఆగస్ట్ 28, మనం న్యూస్: జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా ఏప్రిల్ 2023 నుండి జూన్ 2023 త్రైమాసికానికి సం బంధించిన పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ మొత్తాన్ని జిల్లా వ్యాప్తంగా అర్హులైన 38,597 మంది విద్యార్థులకు సంబంధించిన 35,074 మంది తల్లుల ఖాతాల్లో రూ.25 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.జి.సజన పేర్కొన్నారు.సోమవారం జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా ఏప్రిల్ 2023 నుండి జూన్ 2023 త్రైమాసికానికి సంబంధించిన పూర్తి స్థాయి ఫీజు రీయింబర్స్మెంట్ మొత్తాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి చిత్తూరు జిల్లా నగరి నుంచి బటన్ నొక్కి విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేసే కార్య క్రమానికి శ్రీకారం చుట్టారు. జగనన్న విద్యా దీవెన ప్రత్యక్ష ప్రసారాన్ని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా.జి.సజన, కర్నూల్ ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్, ఎమ్మెల్సీ మధుసూదన్, కోడు మూరు ఎమ్మెల్యే డాక్టర్ జె. సుధాకర్, నగర మేయర్ బి.వై.రామయ్య, డిసిఎంఎస్ చైర్మన్ శిరోమణి, కెడిసిసి చైర్మన్ ఎస్ వి విజయ మనోహరి, డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, బిసి వెల్ఫేర్ ఆఫీసర్, ఇంఛార్జి ఐసిడి ఎస్ పిడి వెంకట లక్ష్మమ్మ, గిరిజన సంక్షేమ అధికారి శ్రీనివాస రావు, మైనారిటీ సంక్షేమ అధికారి సభిహా పర్వీన్, విద్యార్థిని విద్యార్థులు తది తరులు వీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం ఒక విద్య ద్వారానే ఉన్నత స్థాయికి ఎదుగుతారనే నమ్మకంతో రాష్ట్ర ప్రభుత్వం విద్యకి సంబంధించి అనేక సంక్షేమ పథకాలను అమ లు చేస్తున్నారన్నారు. జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా పేద విద్యా ర్థులు వారికి నచ్చిన కోర్సుల్లో విద్యను అభ్యసించడమే కాక, వారికి ఎటువంటి ఆర్థిక కష్టాలు రాకుండా ప్రభుత్వమే వారి ఫీజును పూర్తి స్థాయిలో ఫీరీయింబర్స్మెంట్ ద్వారా చెల్లిస్తున్నారని అన్నారు. అదే విధం గా జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా కానుక, అమ్మఒడి తదితర పథకాలతో ఎంతో మంది విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగేందుకు సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. కర్నూలు జిల్లాలో జగనన్న విద్యా దీవెన క్రింద 38597 మంది విద్యార్థులకు సంబంధించి 35,074 మంది తల్లుల ఖాతాలలో రూ.25 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం జమ చేయడం జరిగిందన్నారు. ఇందులో ఎస్సీ సంక్షేమం ద్వారా 9543 మంది విద్యార్థులకు రూ.6.27 కోట్లు, ఎస్టీ సంక్షేమం ద్వారా 720 మంది విద్యార్థులకు రూ.51 లక్షలు, బీసీ సంక్షేమం ద్వారా 20,594 మంది విద్యార్థులకు రూ.12.89 కోట్లు, ఈబిసి సంక్షేమం ద్వారా 1877 విద్యా ర్థులకు రూ. 1.63 కోట్లు, కాపు సంక్షేమం ద్వారా 745 మంది విద్యార్థులకు రూ.55 లక్షలు, మైనారిటీ సంక్షేమం ద్వారా 4991 మంది ముస్లిం విద్యార్థులకు రూ.3.07 కోట్లు, క్రిస్టియన్ సంక్షేమం ద్వారా 127 మంది విద్యార్థులకు రూ.92 లక్షలు లబ్ధి పొందారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ భావితరాలకు వెలకట్టలేని ఆస్తి ఏదైనా మనం ఇచ్చామంటే అది ఒక విద్య మాత్రమే అనే విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి బలంగా విశ్వసిస్తారని, అందుకే విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తారని అన్నారు. విద్యతో మాత్రమే కుటుంబాల రూపు రేఖలు మారే అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులు విద్యను అభ్యసించి రాబోయే తరాలకు మార్గనిర్దేశంగా ఉండాలని, ఇలాంటి అద్భుత అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఎమ్మెల్సీ మధుసూదన్ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ ఒక్క పేద విద్యార్థి ఉన్నత విద్యకు దూరం కాకూడదనే ఉద్దేశంతో జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన లాంటి పథకాలను అమలు చేస్తూ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించేందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు కషి చేస్తున్నారని అన్నారు. కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జె. సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు సంబంధించి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. నిరుపేద కుటుంబాలలోని విద్యార్థుల ఉన్నత భవితకు జగనన్న విద్యా దీవెన ఒక వరంలా మారిందని అన్నారు. నగర మేయర్ బి.వై. రామయ్య మాట్లాడుతూ పేద విద్యార్థుల చదువుకు పేదరికం అడ్డు రాకూడదని వారిని చదివించే బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు తీసుకున్నారు అన్నారు. అనంతరం జిల్లాలో జగనన్న విద్యా దీవెన కింద ఏప్రిల్ 2023 నుండి జూన్ 2023 త్రైమాసికానికి సంబంధించిన పూర్తి స్థాయి ఫీరీయింబర్స్మెంట్ రూ.25 కోట్ల మెగా చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ మోడల్ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయాలి

- ఆర్డీవో కార్యాలయం ముట్టడించిన విద్యార్థులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు




పత్తికొండ, ఆగస్టు 28. మనం న్యూస్ : స్థానిక పుచ్చకాయల మాడ రోడ్డులో ఉన్న ఏపీ మోడల్ పాఠశాల,జూనియర్ కళాశాలలో విద్యార్థులకు బోధించడానికి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు ఏర్పాటు చేయాలని సోమవారం పెద్ద ఎత్తున ఏఐఎస్ఎఫ్ ఆధ్వ ర్యంలో మోడల్ స్కూల్ నుంచి విద్యార్థిని, విద్యార్థులతో ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు అ ల్తాఫ్ మాట్లాడుతూ పత్తికొండలో ఏపీ మోడల్ స్కూల్లో మరియు కాలేజీల్లో విద్యార్థు లకు బోధించడానికి బోటనీ, మాథెమాటిక్స్, జోయోలాజి, ఇంగ్లీష్, సబ్జెక్టులకు బోధించ డానికి ఉపాధ్యాయులు లేరని వెంటనే ఖా ళీగా ఉన్న ఉపాధ్యాయులను నియమిం చాలని వారు డిమాండ్ చేశారు ఎన్నో సార్లు సంబందిత ఉన్నతాధికారులకు వినతి పత్రా లు అందించిన ఏక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని దాదాపుగా విద్యా సంవత్సరం మొదలై నాలుగు నెలలు కావస్తున్నా కూడా ఏపీ మోడల్ స్కూల్లో ఉపాధ్యాయుల పో స్టులు భర్తీ చేయలేకపోవడం చాలా సిగ్గుచే టు ఈ నిర్లక్ష్యానికి ముఖ్యంగా పత్తికొండ విద్యాశాఖ మొద్దు నిద్ర అని చెప్పవచ్చు జూన్ నెల నుంచి ఎంఈఓ, ఎమ్మార్వో, ఆర్డీవోలకు వినతి పత్రాలు అందించినప్పటికీ ఆ వినతి పత్రాలు చెత్త బుట్టలోకి పోతున్నా యి తప్ప విద్యార్థుల పట్ల ప్రత్యేక దష్టి పెట్టి విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేద్దామ న్న ఆలోచన అధికారులకు పట్టడం లేదు, అని వీలైనంత త్వరగా ఉపాధ్యాయులను నియమించకపోతే చలో కలెక్టరేట్కి పిలు పునిస్తామని వారు తెలిపారు ఆర్డిఓ మోహన్ దాస్కు ఏపీ మోడల్ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులను వెంటనే నియమించాలని వినతి పత్రం సమర్పించారు అనంతరం ఆర్డీవో మాట్లా డుతూ వీలైనంత త్వరగా విద్యార్థులు చదు వు దష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులుని యమించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు నజీర్, మండల అధ్యక్ష కార్యదర్శి సమీర్, శివ, పట్టణ అధ్యక్ష కార్యదర్శి వినోద్, రమేష్, నాయకులు మల్లికార్జున, పవన్, ఉపేంద్ర, మహేష్, రోషన్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం సమరభేరిని జయప్రదం చేయండి



బేతంచేర్ల, ఆగస్టు 28, మనం న్యూస్ : ఆగస్టు 30వ తేదీ నుండి సెప్టెంబర్ 4వ తేదీ వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై చేస్తున్నటువంటి సిపిఎం సమరభరి కార్యక్రమాలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అర్.ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. బేతంచెర్ల మండలపరిదిలో ఆర్.ఎస్. రంగాపురం గ్రామం శ్రీ లక్ష్మీనరసింహ మదిలేటి స్వామి ముఖ ద్వారం దగ్గర సి.పి.ఎం.పార్టీ సమర భేరి వాల్ పోస్టర్లను ఆర్.ఎస్.రంగాపురం గ్రామ పార్టీ నాయకులు ఎస్. రహమతుల్లా అధ్యక్షతన విడుదల చేశారు.అనంతరం సిపిఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అర్. ఈశ్వరయ్య మాట్లాడుతూ అధిక ధరలు, నిరుద్యోగం, విద్యుత్ చార్జీల పెంపును వ్యతిరేకిస్తూ సెప్టెంబర్ ఒకటి గ్రామ సచివాలయాల ముందు, నాలుగో తేదీ మండల కార్యాలయం ముందు ధర్నాలు చేయాలని వారు పిలుపునిచ్చారు, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రములోని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్నారని వాటి మూలంగా నిరుద్యోగం 25 శాతానికి పెరిగిందని, ప్రభుత్వ రంగంలో లక్షలాది పోస్టులు ఖాళీగా ఉన్న భర్తీ చేయకుండా నిరుద్యోగులతో చెలగాటమాడుతున్నారని వారు ఆరోపించారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడి పెట్రోల్, డీజలు, వంటగ్యాస్, విద్యుత్ చార్జీలు, ఆర్టీసీ చార్జీలు, నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెంచి ప్రజలపై భారాలు మోపుతున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు, ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్లో వేసిన మొక్కజొన్న,కంది, పత్తి ,తదితర పంటలు సకాలంలో వర్షాలు లేక దెబ్బతిన్నాయని రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం నష్టపోయిన ప్రతి ఎకరాకు 50 వేల రూపాయలు పంట నష్టపరిహారం చెల్లించాలని,మరియు బ్యాంకు రుణాలు మాఫీ చేయాలని వారి డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల ఒకటి వ తేదీ గ్రామ సచివాలయం ముందు,నాలుగో తేదీ మండల తహసిల్దార్ కార్యాలయం ముందు జరుగు ఆందోళన కార్యక్రమాలలో కార్మికులు కర్షకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సిపిఎం సమర భేరిని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ సమరభేరి గోడపత్రికల విడుదల కార్యక్రమంలో సిపిఎం పార్టీ అర్.యస్.గ్రామ నాయకులు కె. రాముడు, శ్రీనివాసులు, పి. మల్లికార్జున, బాలు, లక్ష్మన్న, చంద్ర, బ్రహ్మయ్య, రాజా, రామంజి, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

## స్పందన అర్జీల పరిష్కారంలో అలసత్వం లేకుండా పరిష్కరించండి

- జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.వి. నాగేశ్వరరావు



కర్నూలు, ఆగస్టు 28. మనం న్యూస్ : స్పందన కార్యక్రమంలో స్వీకరించిన అర్జీల పరిష్కారంలో అలసత్వం లేకుండా సకాలంలో అర్జీదారుడు సంతప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.వి నాగేశ్వరరావు పేర్కొన్నారు.సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ''జగనన్నకు చెబుదాం-స్పందన'' కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.వి నాగేశ్వరరావు స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ లను నాణ్యతతో గడువులోగా పరిష్కరించాలన్నారు. రీఓపెన్ అయిన వాటికి సరైన రీతిలో ఎండార్స్మెంట్లు ఇచ్చి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో కొన్ని వినతులు. ఓర్వకల్లు మండలం శకునాల గ్రామ నివాసి టి. చెన్నారెడ్డి వ్రాసుకున్న విన్నపము ఏమనగా మా గ్రామ పొలిమేరలు సర్వేనెంబర్ 309 లో 5 ఎకరాల 20 సెంట్లు భూమి కలదు. నా భూమిని మా గ్రామములోని వేరే వారు ఆక్రమించు కుంటున్నారని అర్జీ సమర్పించారు.కౌతాళం మండలం కంబలనూరు గ్రామ నివాసి వ్రాసుకున్న విన్నపం మా గ్రామ పొలిమేరలు సర్వేనెంబర్52/బి లో 42 ఎకరాల 50 సెంట్లు భూమి కలదు ఈ భూమిని 1బి లో నమోదు చేయించి పాస్ పుస్తకాలు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.కోడుమూరు మండలం చిల్లబండ గ్రామ నివాసి ఎస్. సుభాను వ్రాసుకున్న విన్నపం ఆగస్టు 2వ తారీఖున కురిసిన వర్షానికి నాకు ఉన్న చిన్న ఇంటి కప్పు లేచిపోయి గోడలు కూలిపోయి నవి. ఆ ఇంటిలో నివాసం ఉండలేకపోతున్నాను. ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కర్నూలు నగర నివాసి ఉప్పరి. రామాంజనేయులు రాసిన విన్నపం, నాకు కోడుమూరు మండలం, పులకుర్తి గ్రామ పొలిమేరలో సర్వేనెంబర్ 332 లో2 ఎకరాల 25 సెంట్లు భూమి కలదు.ఈ భూమిని ఆన్ లైన్లో నా పేరుకు బదులుగా వేరే వారి పేరు నమోదు చేశారు. అలాకాకుండా ఆన్లైన్లోనా పేరు నమోదు చేయించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

## డోన్ నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి



డోన్, ఆగస్టు 28, (మనం న్యూస్): డోన్ నియోజకవర్గంలోని ప్యాపిలి, డోన్, బేతంచెర్ల మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డోన్ నియోజకవర్గంలో రైతులు వేరుశనగ, ఆముదం, కంది పంటలు వేశారన్నారు, వీటిలో వేరుశనగ, ఆముదం పంటలు వర్షాలు లేక ఎండిపోతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు, ఈ నెలాఖరు లోపల వర్షాలు పడే సూచనలు కనబడడం లేదు, ఈ నెల దాటితే రైతులు మరింత తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది, రాష్ట్ర ప్రభుత్వం డోన్ నియోజకవర్గం ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి, మరియు వయసాయ అధికారులు గ్రామాలకు వెళ్లి పంట పొలాలను పరిశీలించి నష్టపోతున్న రైతులను గుర్తించి నివేదికలు తయారు చేయాలని కోరారు రైతుల కోసం భవిష్యత్తులో కాంగ్రెస్ తరపున పంట పొలాల పరిశీలన కార్యక్రమం చేపడతామని వారు తెలియజేశారు ప్రత్యేకంగా డోన్ మండలంలో వేరుశనగ, ఆముదం, కంది పంటలను దాదాపు 20 వేల హెక్టర్లు వరకు పంటలు వేశారని, వర్షాలు లేక పంటలు నష్టపోయి అప్పుల్లో కూరుకొనిపోయి ఆత్మహత్యలు పెరిగే ప్రమాదం ఉందని, కావున వెంటనే డోన్ నియోజకవర్గాన్ని కరువు మండలంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పీసీసీ మెంబెర్ మరియు డోన్ నియోజక వర్గ సమన్వయ కర్త డాక్టర్ గార్లపాటి మద్దులేటి స్వామి, పీసీసీ మెంబెర్ ఉన్నిగొర్ల జనార్దన్, డోన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు వై. శేఖర్, డోన్ పట్టణ అద్యక్షులు ఆర్. గోపినాథ రావ్లు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుల కంటే బీహార్ బందిపోట్లు నయం : మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య



బేతంచెర్ల, ఆగస్టు 28, మనం న్యూస్: మండలం ఆర్ కొత్తపల్లి గ్రామంలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో పరిపాలన కొనసాగిస్తున్న వైయస్సార్సీపి నాయకుల కంటే బీహార్ బందిపోట్లు నయం అని తీవ్రంగా మండిపడ్డారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజలను పీడిస్తున్న ఈ ప్రభుత్వాన్ని త్వరలో జరగబోయే ఎన్నికలలో వైసిపి పార్టీని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ రమేష్, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి రవీంద్ర నాయక్, జాకిర్ల బేగ్ మాజీ ఎంపీటీసీ, జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి రూబెన్, ఉన్నం వెంకన్న, కౌన్సిలర్స్ రామాంజనేయులు, రాంగోపాల్, నంద్యాల మధు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు టైలర్ రాముడు, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి, లొడ్డ శేఖర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సిమెంట్ నగర్ రాముడు, మండల కార్యదర్శి వాసు, నల్లాడి, రామ్ మద్దయ్య, చింతకాయల విజయకుమార్, స్థానిక టిడిపి నాయకులు మునేశ్వర్ రెడ్డి, మద్దిలేటి, చంద్ర, శివ నారాయణ కానాల అంజి, తదితరులు పాల్గొన్నారు

## వీరభద్రస్వామిని దర్శించుకున్న వైఎస్సార్సీపీ వై.ప్రదీప్ రెడ్డి



మంత్రాలయం, ఆగస్టు 28, మనం న్యూస్: మంత్రాలయం మండల కేంద్రంలోని పాతవూరులో నూతనంగా నిర్మించిన వీరభద్ర స్వామి దేవాలయం ప్రారంభోత్సవ, ప్రతిష్టాపన కార్యక్రమం వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్సీపీ నేత వై. ప్రదీప్ రెడ్డి స్వామి వారి నిదర్శించుకుని, గణపతి, రుద్ర, మత్యుంజయ, క్షేత్ర పాలక మోల్లో పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ తరుపున వై. ప్రదీప్ రెడ్డికి సన్మానం నిర్వహించి స్వామి వారి చిత్రపటాని అందించారు. ఈయనతో పాటు వైఎస్సార్ సీపీ మండల నాయకులు బూదూరు లక్ష్మి నారాయణ రెడ్డి, కాంత రెడ్డి సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, ఉప సర్పంచ్ టెల్ పరమేష్, ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి నాయకులు కష్ణ స్వామి, బొంబాయి శివ, శివ కుమార్, ఆడిటర్ శంకర్, సెంట్రింగ్ రాము, కుమార స్వామి, చంద్రగౌడ్, చంద్రశేఖర్ గౌడ్, నీలకంఠ, ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.

## సంఘసంస్కర్తల విగ్రహావిష్కరణ

బేతంచేర్ల, ఆగస్టు 28, మనం న్యూస్: స్థానిక మోడల్ స్కూల్లో సంఘసంస్కర్తలైన జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలేల విగ్రహాలను ఆవిష్కరించారు. ఎస్సి ఎస్టి బిసి మహిళా మండలి ఆధ్వర్యంలో నక్కల మిట్ట శ్రీనివాసులు అతిథిగా, మండల విద్యాధికారి గట్టు సోమశేఖర్ విశిష్ట అతిథిగా పాల్గొని పులే విగ్ర హాల ఆవిష్కరించారు. సంఘాన్ని సంస్కరించాలన్న తపనతో భారత సమాజాన్ని చైతన్యవంతం చేసిన వ్యక్తులలో జ్యోతిబా పూలే ప్రముఖులు అని మండల విద్యాధికారి అన్నారు మూఢనమ్మకాలను విడనాడి విద్యాభివద్ధి వైపు సమాజం నడవాలని పూలే ఆకాంక్షించే వారిని నక్కల మిట్ట గారు అన్నారు. సంఘసంస్కర్తలు పెట్టిన సంస్కరణల మూలంగా అనాచారం, అవిద్య మూఢనమ్మకాలు బాల్య వివాహాలు నివారించబడాయని పట్నం రాజేశ్వరి అన్నారు. అంటరానితనం, కులదూషణ, మత వైషమ్యం సంఘసంస్కర్తల కషితో సమస్య పోయా యని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. సమాజ మార్పుకు సంఘసంస్క ర్తలు జాతీయ నాయకులు విద్యావంతులు మేధావుల కషి గొప్పదని ఉపాధ్యాయులు తెలియజేశారు.కార్యక్రమంలో మండ ల విద్యాధికారి, ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బందం విద్యార్థినీ విద్యార్థులు నాన్ టీచింగ్ స్టాఫ్ మధ్యాహ్న భోజన పథకం వా రు పాల్గొన్నారు.

## ఎలక్షన్ సెల్ కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్



కర్నూలు, ఆగస్ట్ 28. మనం న్యూస్: కలెక్టరేట్ మరమ్మతులో భాగంగా ఆధునికరించిన ఎలక్షన్ సెల్ కార్యాలయంను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన ప్రారంభించారు. సోమవారం కలెక్టరేట్ సముదాయంలో ఆధునికరించిన ఎలక్షన్ సెల్ కార్యాల యం ను జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య తో కలసి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ మరమ్మతులో భాగంగా తొలుత ఎలక్షన్ సెల్ కార్యాలయాన్ని ఆధునికరించి ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. నూతనంగా నిర్మించిన కార్యాలయ గదులను పరిశీలిస్తూ చాలా చక్కగా ఆధునికరించారని తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన విధులను బాధ్యతతో నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగేశ్వరరావు, ఎన్నికల సూపరిటెండెంట్ మురళి, ఎన్నికల సెల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పత్తికొండ నియోజకవర్గం ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి



పత్తికొండ ఆగస్టు 28. మనం న్యూస్: పత్తికొండ నియోజకవర్గం ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి పెద్దవీరన్న డిమాండ్ చేశారు సోమవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పత్తికొండ తాసిల్దార్ కార్యాలయం ముందు రైతు సంఘం తాలూకా అధ్యక్షులు, కారన్న అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగై దు సంవత్సరాల నుండి అతివష్టి అనావష్టితో సరైన పంటలులేక పండిన పంటకు గిట్టుబాటు ధర లేక పెరిగిన వ్యవసాయ ఖర్చులతో రైతులు అప్పుల పాలై వ్యవసాయాన్ని వదులుకోలేక.నెట్టుకొస్తూ ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్లో అరకొర వర్షాలకు వి త్తనాలు వేసి,రెండు మూడు నెలలుగా, కమ్ముకున్న మబ్బులను చూసి వర్షం రేపో మాపో అని ఎదురుచూస్తున్న రైతులు గత పది రోజుల నుండి వేసవి కాలాన్ని మరిపించే ఎండలు కొడుతున్న సందర్భంగా పంట పొలాలు పూర్తిగా దెబ్బతిని వాడిపోవడం జరిగిందన్నారు మాది రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న ఈ రాష్ట్ర ప్రభు త్వం మంత్రులు కానీ, ఎమ్మెల్యేలు గానీ, వ్యవసాయ అధికారులు గానీ పంట పొలాలు సందర్శించిన దాఖలు లేవని ఈ దేశానికి అన్నం పెట్టి ఆహార ధాన్యాలు అందించే రైతు పరిస్థితి చాలా ఘోరంగా ఉందని తక్ష ణమే వ్యవసాయ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి ఈ పత్తికొండ నియోజక వర్గ ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించే వరకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులను సమీకరించి భవిష్యత్ కార్యా చరణ చేపడతామని ఆయన తెలియజేశా రు అనంతరం తహసిల్దార్ విష్ణు ప్రసాద్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్ర మంలో పత్తికొండ, తుగ్గలి, సిపిఐ మండల కార్యదర్శులు, రాజా సాహెబ్, సుల్తాన్, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు తిమ్మ న్న తదితరులు పాల్గొన్నారు.



# వరల్డ్ అథ్లెటిక్స్‌లో గోల్డ్ మెడల్..

## నీరజ్ చోప్రా ఎంత ప్రైజ్‌మనీ గెలుచుకున్నాడో తెలుసా?

బుదాపెస్ట్: జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా.. వరుసగా సూపర్ పర్ఫార్మెన్స్ ఇస్తున్న విషయం తెలిసిందే. తాజాగా వరల్డ్ అథ్లెటిక్స్ చాంపియన్షిప్లో అతను స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నాడు. జావెలిన్‌ను 88.17 మీటర్ల దూరం విసిరి .. ఈవెంట్లో టాప్‌లో నిలిచాడు. అయితే గోల్డ్ మెడల్ గెలిచిన నీరజ్ చోప్రాకు.. 70 వేల డాలర్ల క్యాష్ ప్రైజ్ ఇచ్చారు. అంటే సుమారు 58 లక్షల నగదు అన్నమాట. ఇక ఈ ఈవెంట్లో రెండో స్థానంలో నిలిచిన పాకిస్థాన్ అథ్లెట్ అర్షద్ నదీమ్కు 35 వేల డాలర్లు అంటే 29 లక్షల ప్రైజ్‌మనీ దొరికింది. మూడవ స్థానంతో కాంస్యం గెలిచిన వడ్లేజ్‌కు 22 వేల డాలర్ల ప్రైజ్‌మనీ దక్కింది. అంటే దాని విలువ 18 లక్షలు. జావెలిన్ ఈవెంట్లోనే ఇండియాకు చెందిన మరో ముగ్గురు అథ్లెట్లు టాప్ 8 స్థానాల్లో ప్లేస్ దక్కించు కున్నారు. కిశోర్ జేనా అయిదవ, డీపీ మనూ ఆరవ స్థానాల్లో నిలిచారు. గతంలో వరల్ చాంపియన్షిప్లో ఎప్పుడు కూడా ముగ్గురు ఇండియన్లు టాప్ 8 స్థానాల్లో నిలువలేదు.



# ప్రజ్ఞానంద తల్లిదండ్రులకు అదిరిపోయే గిఫ్ట్..

- టెక్ దిగ్గజం అందిస్తున్న కారు ఇదే..!

ఫిడే వరల్డ్ కప్ రన్నరప్ ప్రజ్ఞానంద పేరు ఇప్పుడు దేశమంతా మార్మోగిపోతోంది. 18 ఏళ్ల ఈ గ్రాండ్ మాస్టర్ విశ్వ వేదికపై భారత దేశ మేధస్సుకు ప్రతీకగా నిలిచిన తీరు అందర్నీ ఆకట్టుకుంది. అందుకని అతడి కుటుంబానికి టెక్ దిగ్గజం ఆనంద్ మహీంద్ర అదిరిపోయే బహుమతి ఇవ్వను న్నాడు. త్వర లోనే వాళ్ల ఇంట కొత్త ఎలక్ట్రిక్ కారు కొలువు దీరనుంది. ఈ విష యాన్ని స్వయంగా ఆనంద్ మహీంద్ర సోషల్ మీడియాలో వెల్ల డించాడు. 'ప్రపంచ కప్లో రన్నరప్గా నిలిచిన ప్రజ్ఞానందకు థార్ కారు గిఫ్ట్గా ఇవ్వాలని చాలామంది నన్ను అడిగారు. అయితే.. నా మనసులో మరో ఆలోచన ఉంది. తల్లి దండ్రులు తమ పిల్లల్ని చెస్ ఆడేలా ప్రోత్సహించేలా చేయాలని కోరుతున్నా. వీడియో గేమ్స్ బదులు పిల్లలకు నచ్చిన ఆటల్లో అడుగుపెట్టనివ్వండి.





అది ఒకరకంగా వాళ్ల అందమైన భవిష్యత్తుకు పెట్టుబడి లాంటి ది. ఎలాగంటే.. ఎలక్ట్రిక్ వెహికిల్స్లా. అందుకని నేను ప్రజ్ఞానంద తల్లిదండ్రులు నాగలక్ష్మి, రమేష్ బాబులకు కారును బహుమతి గా ఇస్తున్నా.తమ కొడుకు కలను గుర్తించి, అతడికి మద్దతుగా నిలిచినందుకు వాళ్లు మన కృతజ్ఞతకు అర్హులు' అని మహీంద్ర తన పోస్ట్లో రాసుకొచ్చాడు. ప్రపంచ వేదికలపై భారత దేశం గర్వపడేలా చేసిన పలువురు క్రీడాకారులకు మహీంద్ర ఇప్పటికే థార్ కారును బహుమతిగా ఇచ్చాడు. ఆ జాబితాలో తెలంగాణ బాక్సర్ నిఖత్ జరీన్, క్రికెటర్ నటరాజన్ తదితరులు ఉన్నారు. అజ్బజాన్లో ఈ మధ్యే ముగిసిన ప్రపంచ చాంపియన్ ఫైనల్లో ప్రజ్ఞానంద అద్వితీయ పోరాటంతో ఆకట్టుకున్నాడు. అయితే.. టై బ్రేక్‌లో వెనకబడి టైటిల్ చేజార్చుకున్నాడు. దాంతో, మాగ్నస్ కార్ల్సన్ కెరీర్లో మొదటి ఫిడే వరల్ కప్ ట్రోఫీని సొంతం చేసుకున్నాడు. రన్నరప్గా నిలిచిన ప్రజ్ఞానంద కెరీర్లోనే అత్యధిక రేటింగ్స్ సాధించాడు.

# ఆరోజు రూంలో కూర్చొని బాధపడుతున్నా.. యూవీ అలా చెప్పడంతో మనసు తేలికైంది

ఐపీఎల్ కెప్టెన్‌గా విజయవంతమైన రోహిత్ శర్మ భారత జట్టుకు ఒక్క ఐసీసీ ట్రోఫీ కూడా అందించలేకపోయాడు. అతడికి ఈసారి ప్రపంచ కప్ రూపంలో సువర్ణావకాశం దొరికింది. సొంత గడ్డపై జరుగనున్న ఈ మెగా టోర్నీలో సత్తా చాటాలని ఉవ్విళ్లూరుతున్నాడు. ప్రస్తుతం ఆసియా కప్ సన్నాహకాల్లో ఉన్న రోహిత్ 2011 వరల్ కప్ జట్టులో చోటు దక్కకపోవడంపై పెదవి విప్పాడు. అప్పుడు తాను తీవ్ర నిరాశకు గురయ్యానని, ఆ సమయంలో ఆల్రౌండర్ యువరాజ్ సింగ్ ధైర్యం చెప్పాడని హిట్మ్యాన్ తెలిపాడు.'ఆరోజు నేను రూమ్లో కూర్చొని బాధ పడుతున్నా. ఆ సమయంలో ఏం చేయాలో నాకు దిక్కు తోచలేదు. సరిగ్గా అప్పుడే యువరాజ్ సింగ్ తన గదికి పిలిచాడు. ఇద్దరం కలిసి బయట డిన్నర్ చేసేందుకు వెళ్లాం అని రోహిత్ గుర్తు చేసుకున్నాడు. ఆరోజు యూవీ తనకు ధైర్యం చెప్పిన తీరును వివరిం చాడిలా. జట్టులో చోటు దక్కనప్పుడు ఎంత బాధగా ఉంటుందో నాకు తెలుసు. అయితే.. మంచి విషయం ఏంటంటే నీకు ఇంకా చాలా సమయం ఉంది. మేము వరల్ కప్ ఆడే ఈ టైమ్లో నువ్వు నీ ఆటపై బాగా దృష్టి పెట్టు. నైపుణ్యం పెంచుకొని జట్టులోకి రా. అప్పుడు నీవు వరల్ కప్ ఆడకపోవడం అనేది ఉండదని యూవీ నాతో అన్నాడు' అని రోహిత్ చెప్పుకొచ్చాడు. 2011లో ధోనీ నేతృ త్వంలోని భారత జట్టు చాంపియన్గా నిలిచిన విషయం తెలి సిందే. విధ్వసంక ఓపెనర్ అయిన రోహి త్ శర్మకు ఇది మూడో వరల్ కప్. అతడు 2015లో తొలిసారి ప్రపంచ కప్లో ఆడాడు. ఆ టోర్నీలో 330 రన్స్ చేశాడు. ఇక 2019 వరల్ కప్లో వైస్ కెప్టెన్గా బరిలోకి దిగిన హిట్మ్యాన్ వరుస సెంచరీలతో విరుచుకు పడ్డాడు. ఒకే ప్రపంచ కప్లో ఐదు శత కాలు బాదిన తొలి క్రికెటర్గా రికార్డు సృష్టించాడు. ఈ టోర్నీలో రోహిత్ 648 రన్స్ కొట్టాడు. టాప్ స్కోరర్గా నిలిచిన అతడికి 'గోల్డెన్ బ్యాట్ అవార్డు' లభించింది. ఈ సారి ప్రపంచ కప్ పోటీలకు భారత్ ఆతిథ్యం ఇస్తోం ది. అక్టోబర్ 5న ఈ మెగా టోర్నీ మొదలవ్వనుం ది. తొలిమ్యాచ్లో ఇంగ్లండ్, న్యూజిలాండ్ ఢీ కొనను న్నాయి. ఫేవరెట్గా బరిలోకి దిగుతున్న టీమిండియా అక్టోబర్ 14న పాకిస్థాన్తో తలపడనుంది.





మనం సినిమా
manamcinema

# దర్శకుడిగా సూపర్‌స్టార్ కుమారుడు ఎంట్రీ..

## భారీ బడ్జెట్‌తో లైకా ప్రొడక్షన్స్ పాన్ ఇండియా మూవీ!

సినిమాలపై ఆసక్తి ఉన్న హీరోల తనయులు సాధారణంగా హీరోలు అవుతుంటారు. కొందరు మాత్రం ఇతర విభాగాల వైపు మొగ్గు చూపు తారు. అలాంటి కొందరిలో కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ కొడుకు జేసన్ సంజయ్ ఒకరు. ఆయన తన తండ్రిలా యాక్టర్ కాకుండా డైరెక్టర్గా మారా డు. సంజయ్ దర్శకుడుకానున్నడంటూ కోలీవుడ్ మీడియాలో కొంతకాలం నుంచి వార్తలొ స్తున్నా యి. వాటికి తెరదించుతూ ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ అధికారిక ప్రకటన వెలువ రించింది. తమ బ్యానర్లో సంజయ్ ఓ సినిమాని తెరకెక్కి స్తున్నట్లు తెలిపింది. సంజయ్ని డైరెక్టర్గా పరిచయం చేస్తుండడంపై సంతోషం వ్యక్తం చేసింది. ఈ పోస్ట్పై విజయ్ అభి మానులు, నెటిజన్లు స్పందించారు. సంజయ్‌కు శుభా కాంక్షలు తెలిపారు. విజయ్ హీరోగా ఓ సినిమా ప్లాన్ చేయాలని కోరారు. సుభాస్కరన్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాలో హీరో, హీరో యిన్లు ఎవరు? నేపథ్యమేంటి? తదితర విషయాలు త్వర లోనే తెలియనున్నాయి. తన తొలి చిత్రం ఖరారైన సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ.. ''నా స్క్రిప్టు నచ్చి దర్శకుడిగా అవకాశం ఇచ్చిన సుభాస్కరన్ సర్‌కు, నా కల నెరవేరేలా చేసిన తమిళ్ కుమరన్కు థ్యాంక్స్. నటీనటులు, సాంకేతిక నిపుణుల ఎంపికపై చర్చలు జరుగుతున్నాయి'' అని తెలిపాడు. చెన్నైలో ప్రాథమిక విద్య పూర్తి చేసిన సంజయ్ కెనడాలో ఉన్నత విద్య అభ్యసించాడు. విదేశం లోనే ఫిల్మ్మేకింగ్ కోర్సు చేశాడు. సంజయ్ విషయంలో మరో గాసిప్ కూడా కోలీవుడ్ వర్గాల్లో కొన్నాళ్ల క్రితం చక్కర్లు కొట్టింది. తెలుగులో విజయం సాధించిన 'ఉప్పెన' సినిమాని తమిళంలో రీమేక్ చేసే అవకాశాలు న్నాయని, ఆ చిత్రంతో సంజయ్ హీరోగా తెరంగేట్రం చేయనున్నాడనే టాక్ వినిపించింది.

## సుధీర్‌కి ఈ క్వాలిటీస్ ఉన్న అమ్మాయే కావాలట..

సుడిగాలి సుధీర్ తాజా ఇంటర్వ్యూలో తనకు ఎలాంటి క్వాలిటీ ఉన్న అమ్మాయి కావాలి అనే విషయం మీద సుడిగాలి సుధీర్ స్పందించాడు. అయితే నిజంగా పెళ్లి చేసుకోవాలి అనుకున్న వాడికి అమ్మాయి కూల్ గా ఉండడం హ్యాపీగా ఉండడం లాంటి క్వాలిటీ ఉంటే చాలని అనుకుంటారని ఎందుకంటే ఒక మనిషి మరొక మనిషి నుంచి ఎక్స్పెక్ట్ చేసేది సాధ్యమైనంత వరకు అదే ఉంటుందని చెప్పుకొచ్చాడు. అంతకు మించి ఇంకా ఎక్స్పెక్ట్ చేయడానికి కూడా ఏమీ లేదని ఈ 35 ఏళ్ల జీవితం నేర్పిందని చెప్పుకొచ్చాడు.

# ఆ హీరోతో రెండోసారి.. మరో బిగ్ ప్రాజెక్టులో హీరోయిన్‌గా శ్రీలీల..

ప్రస్తుతం టాలీవుడ్లో ఉన్న మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ ఎవరంటే వెంటనే గుర్తొచ్చే పేరు శ్రీలీల . యంగ్ హీరోల సినిమాల దగ్గర అగ్ర నటుల చిత్రాల్లోనూ కీలక పాత్రల్లో నటిస్తోంది. ప్రస్తుతం ఈ అమ్మడి లిస్ట్లో చాలా సినిమాలే ఉన్నాయి. రానున్న ఆరు నెలల్లో శ్రీలీల నటిస్తోన్న ఆరు సిని మాలు వరుసగా విడుదల కానున్నాయి. ఇక తాజా గా మరో బిగ్ ప్రాజెక్ట్లో హీరోయిన్గా ఈ భామను ఓకే చేసినట్లు వార్తలు వస్తున్నాయి. గోపిచంద్ మలినేని దర్శకత్వంలో రవితేజ హీరోగా ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. ఇప్పుడీ ప్రాజెక్ట్లో హీరోయిన్గా శ్రీలీలను ఎంపిక చేసినట్లు మరోసారి వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాను ప్రకటించిన పుడే ఇందులో శ్రీలీలను తీసుకోనున్నా రని ప్రచా రం జరిగింది. తాజాగా ఈ ప్రచారం మరోసారి జోరందుకుంది. త్వరలోనే దీనికి సంబం ధించిన అధికారిక ప్రకటన రానుందని అంటు న్నారు. ఇక ఇప్పటికే వీళ్లిద్దరి కాంబోలో వచ్చిన 'ధమాకా' ఎంతటి విజయం సాధించిందో తెలిసిందే. రవి తేజ-శ్రీలీలల ఎనర్జీ ఈ సినిమాను రూ.100కోట్ల క్లబ్లో చేరేలా చేసింది. ఇప్పుడు మరోసారి ఈ హిట్



జోడి రిపీట్ అవుతుండడంతో సినీ ప్రియులు సంతోషిస్తున్నారు. గోపిచంద్ మలినేని, రవితేజ కాంబోలో రానున్న నాలుగో చిత్రంకావడంతో ఈ సినిమాపై అంచనాలు నెలకొ న్నాయి.ఇక ప్రస్తుతం రవితేజ 'టైగర్ నాగేశ్వర రావు'లో నటిస్తున్నారు. ఇందులో ఆయన సరసన నుపుర్ సనన్ నటిస్తోంది. తాజాగా ఆమెకు సంబం ధించిన ఫస్టుక్కు చిత్ర బృందం విడుదల చేసింది. ఇందులో ఆమె సారా పాత్రలో కనిపించనున్నట్లు తెలిపింది.

# నేను బాధితురాలినే..

## నిర్మాతపై అను ఇమ్మాన్యుయేల్ షాకింగ్ కామెంట్స్..

మజ్ను మూవీతో తెలుగులోకి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన అను ఇమ్మాన్యుల్.. వెంటవెంటనే ఆఫర్లను దక్కించుకున్నారు. అయితే ఏ సినిమా అనుకున్న స్థాయిలో విజయాలు రాలేదు. అయినప్పటికీ తన అదృష్టాన్ని పరీక్షించుకుంటూనే ఉంది. కొంత మంది అంతే.. అందం, అభినయం ఉన్న కొంత మందికి లక్ కలిసి రాదు. అలాంటి భామల్లో అను ఇమ్మాన్యుయేల్ ఒకరు. అల్లు అర్జున్, పవన్ కళ్యాణ్ వంటి హీరోల సరసన నటించిన రావాల్సిన బ్రేక్ మాత్రం రాలేదు ఈ భామకు. ఇక ఈ జాబితాలోకి లేటెస్ట్గా కుర్ర హీరోయిన్ అను ఇమ్మాన్యుయేల్ కూడా చేరింది. ఆమె ఇటీవల మీడియాతో మాట్లాడుతూ.. ఇండస్ట్రీకి శచ్చిన కొత్తలో ఓ నిర్మాత వచ్చి ఓ సినిమా ఆఫర్ ఇస్తాను.. కాస్తా అడ్జెస్ట్ అవ్వాలని కోరాడట. అది విని కంగు తిన్నానని. చెప్పింది. అంతేకాదు ఇక ఆ ఆఫర్ను తిరస్కరించినట్లు తెలిపింది అను ఇమ్మాన్యుయేల్. ఈ భామ ప్రస్తుతం తమిళ్లో కార్తీ సరసన జపాన్ అనే ఓ సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా ప్రమోషన్‌లో భాగంగానే ఆమె తనకు జరిగిన చేదు అనుభవాన్ని మీడియాతో పంచుకుంది. ప్రస్తుతం అను ఇమ్మాన్యుయేల్ చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఇక అను ఇమ్మాన్యుయేల్.. మజ్ను సినిమాతో టాలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత తెలుగులో పవన్ కళ్యాణ్‌తో ఓ సినిమా అల్లు అర్జున్, విజయ్ దేవరకొండ, రవితేజ లాంటి హీరోలతో సినిమాలు చేసింది. అయినా కూడా స్టార్ హీరోయిన్‌గా ఎదగలేక పోయింది. చూడాలి మరి ఈ భామ భవిష్యత్తు ఎలా ఉండనుందో.. ఇక లేటెస్ట్‌గా తెలుగులో 2022లో అల్లు శిరీష్ సరసన ఊర్వశివో రాక్షసివో చిత్రంలో అను ఇమ్మాన్యుయేల్ నటించింది.



Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.